వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 19, ఏప్రిల్ 2026 16 పేజీలు







16లో

## సమాజంలో శాంతిభద్రతలే లక్ష్యంగా పనిచేయాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫి



- సభలను ఫెయిల్ చేయడమే రేవంత్ రెడ్డి ఎజెండా...
- మూడేళ్ల నుండి తెలంగాణ రైతులను గోసపెట్టిన రేవంత్ రెడ్డి..
- మేడిగడ్డ బ్యారేజ్ కి వచ్చి ఏం చేస్తాడో ప్రజలకు సమాధానం చెప్పాలి..
- కక్షతోనే మేడిగడ్డ బ్యారేజ్ ను దోషిగా చూపించారు...
- పుష్కరాల సాకుతో పునరుద్ధరణకు ఏర్పాట్లు..
- మేడిగడ్డ బ్యారేజ్ సందర్శనలో ప్రభుత్వంపై మండిపడ్డ..
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్..

2లో

# ముఖ్యమంత్రికి కేసీఆర్ భయం పట్టుకుంది...

మహాదేవపూర్, ప్రభాతవార్త జయశంకర్ భూపాలపల్లి జిల్లా

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ బ్యారేజ్‌ను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అధ్యక్షతన మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలతో కలిసి సందర్శించారు. కృంగిన పిల్లర్లను పర్యవేక్షించిన అనంతరం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ..ఆనాడు నల్లొండలో రేపు జగిత్యాలలో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు, మీటింగ్ పెడితుంటే కెసిఆర్ భయం పట్టుకొని రేవంత్‌రెడ్డి బయటకు వస్తున్నాడన్నారు. కేసీఆర్ సభకు పోటీగా మీటింగ్‌లు పెట్టడం కాదని, దమ్ముంటే ప్రజలు వాలంటీర్‌గా వచ్చే సభలను పెట్టాలని, అప్పుడే రేవంత్‌రెడ్డి, శ్రీధర్‌బాబులకు తెలుస్తుందని అన్నారు. మేడిగడ్డ బ్యారేజ్‌కు మరమ్మత్తుల చేస్తమని ఎల్‌ఎన్‌టి కంపెనీ వాళ్లు హామీ ఇచ్చారని, బిఆర్ఎస్ ను బదనాం చేసి మూడేళ్ల నుండి ప్రజలను గోసపెడుతున్నారు.

16లో

# సీఎం పర్యటనకు సర్వం సిద్ధం

కాటారం, ప్రభాతవార్త

జిల్లాలో ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లను శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సభా స్థలం, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రాంతాలు మరియు సభా వేదికను వారు సమగ్రంగా తనిఖీ చేశారు.సభ ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న బారికేడ్లు, స్టేజ్ స్థితిగతులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

**అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ భద్రత, సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి...**

**హెలిప్యాడ్, సభా ప్రాంగణాన్ని పరిశీలించిన కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్**



16లో



- కేయూ వీసీ ఆచార్య ప్రతాప్‌రెడ్డి

## కేయూకు అత్యున్నత స్థాయికి ఎదగ గల సామర్థ్యం కలిగి ఉంది

## గన్నీ బ్యాగుల గందరగోళం

గోల్‌మాల్ అంటూ ఆరోపణ

మొక్కజొన్న రైతుల ఆవేదన

16లో



## బాధితురాలికి ఆర్థిక సహాయం అందజేత



దుగ్గొండి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

మండలంలోని మర్రిపల్లి గ్రామానికి చెందిన కూకట్ల కోమల గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుందన్నారు. శనివారం నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాగం శివాజీ జన్మదినం సందర్భంగా బాధితురాలికి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం, మనోధైర్యం కల్పించడం చాలా గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో గోగుల ప్రకాష్‌రెడ్డి, ఎరుకల పద్మ, గాజు శివాజీ, కుక్కముడి రాజేందర్, పొలుదు గుల ప్రశాంత్, మాజీ సర్పంచ్ మ్యాతరాశి నాగేందర్, నాయకులు బాషబో యిన సంజీవ, ఇట్టబోయిన ఐలయ్య, ఇనుముల రాము, ఆడెపు గోవర్ధన్, ఎలకంటి కుమారస్వామి, రాదారపు వనయ్య, భాస్కర్, నాగరాజు, పొన్నాల మైపాల్, అంబిరి శివాజీ, సురేష్, చిరంజీవి, పొలుదుగుల రాజ్‌కుమార్, సంపత్, కట్టయ్య, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి వెళ్లి సమాచారం సేకరించాలి





దుగ్గొండి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

జనాభా లెక్కలను సమాచారం సేకరించాలని స్థానిక తహసీల్దార్ ముస్కు సమ్మక్క, ఎంపిడివో లెక్కల అరుంధతి అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో శనివారం జనాభ లెక్కలు 2027లో భాగంగా ఇండ్ల జాబిత రూపకల్పన కోసం మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు రోజుల శిక్షణ ఇన్విజిలేటర్లకు, సూపర్‌వైజర్లకు 18-20-21న జరుగుతుందన్నారు. జనాభ గణను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ప్రతి ఇంటిక వెళ్లి గృహంలో ఎంతమంది సభ్యులు ఉంటున్నారు. ఇండ్ల వివరాలను అడిగి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి, డీటీ ఉమారాణి, ఆర్‌ఐ రాంబాబు, ఫీల్డ్ ట్రేనర్ బాలాజీ, రఘుపతి, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలి

చెన్నారావుపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



మక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని శనివారం సందర్శించారు. కేంద్రాల నిర్వహణ కాంటాల ఏర్పాటు వంటి పలు అంశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సొసైటి సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రూ.2400కు కొనుగోలు చేయాలన్నారు. రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ప్రతి గింజను కొనుగోలు చేస్తున్నందున రైతులు ఎలాంటి ఆందోళన చెందకూడదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సిద్దెన రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిళి వెంకటరెడ్డి, తప్పెట రమేష్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, సొసైటి సీఈవో చిట్టె రవి, ఈర్యనాయక్, బండి మల్లయ్య, బండి సారయ్య పాల్గొన్నారు.

## ఆర్థిక సంఘం కార్యాచరణపై మార్గదర్శకాలు

నల్లబెల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులందరికీ 15వ ఆర్థిక సంఘం కార్యాచరణ పై మార్గదర్శకాలను తెలియజేసినట్లు మండల పంచాయతీ అధికారి రవి పేర్కొన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ భవనంలో సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామానికి ప్రాథమిక గ్రాంట్లు, అనుబంధ గ్రాండ్లు, టైడ్ గ్రాంటును, అన్ టైడ్ గ్రాంట్ ను, ఏ ఏ పనులకు ఉపయోగించుకోవాలో వారికి సూచించారు. గ్రామాలలో ప్రస్తుతం అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన వివరాలను సర్పంచ్లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు ఈ కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల అందజేత

దుగ్గొండి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



మండలంలోని శివాజీనగర్ గ్రామానికి చెందిన కుసుంబ శ్రీనివాస్‌కు శనివారం సర్పంచ్ సుకినె నాగరాజు రూ.39000 సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగె నర్సింగరావు, నాయకులు సుకినె శ్రీనివాసరావు, బూసారి మనోహర్‌రావు, బూసారి హరీష్, ఊడ్గుల రాజేశ్వర్‌రావు, సుకినె రాజ్‌కుమార్, రాజు, నర్సింగరావు, లవణ్, సిద్దు శ్రీకాంత్ పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు

దుగ్గొండి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



గుడ్డెలుగులపల్లి గ్రామ పంచాయతీ ఆవరణంలో వేసవి తాపాన్ని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ జంగిలి రాజు, ఉప సర్పంచ్ తొర్రూర్ రవి, స్థానిక నాయకులు గ్రామస్తులతో కలిసి శనివారం ప్రారంభించారు. పెరుగుతున్న ఎండల దృష్ట్యా బాటసారులు, ప్రజల సౌకర్యార్థం పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఈ ఉచిత మంచినీటి సదుపాయాన్ని కల్పించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## డీలిమిటేషన్ పేరుతో మహిళా బిల్లుకు కేంద్రం తూట్లు

చెన్నారావుపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



డీలిమిటేషన్ పేరుతో కేంద్ర ప్రభుత్వం మహిళల రిజర్వేషన్ల బిల్లుకు తూట్లు పొడిచిందని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య గోపాల్‌నాయక్ అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ కేవలం మహిళా బిల్లుకే పరిమితం కావాలి తప్ప డీలిమిటేషన్ జత చేయడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలోనే మహిళా బిల్లుకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు తెలిపిందన్నారు. దానిని అమలు చేయ ల్సి న కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లు పేరుతో పెద్ద డ్రామాలు ఆడుతుం దన్నారు. కేవలం రాజకీయంగా ఎన్నికల్లో లబ్ది పొందేందుకే ఈ డ్రామా ఆడుతుందన్నారు. ఈ బిల్లు వీగి పోవడం కేంద్రానికి చెంప పెట్టు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికైనా మహిళల పక్షాన ఉంటుందన్నారు. వారికి 33 శాతం రిజర్వేషన్లు కల్పించడమే లక్ష్యమన్నారు. ఇప్పటికైనా కేంద్రం తమ విధానాన్ని మార్చుకోవాలన్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయాలకు నిధులు మంజూరి చేయాలి

చెన్నారావుపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవ్యం పెద్దమ్మతల్లి ఆలయాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరి చేయాలని మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ అన్నారు. ఈ మేరకు మండలంలోని జల్లి పాపయ్యపేట, లింగగిరి గ్రామాల్లో శనివారం సందర్శించారు. స్థానిక ముదిరాజ్ పెద్దలతో కలిసి ఆ గ్రామాల్లో నిర్మించాల్సి ఉన్న పెద్దమ్మతల్లి ఆలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులు కేవలం కులవృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్నారన్నారు. అలాంటి వారికి ప్రభుత్వం అండగా నిలువాలన్నారు. సంస్కృతి సాంప్రదాయాలకు కేంద్రబిందువైన ఆలయాల నిర్మాణానికి ప్రభుత్వం ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు యాట సుధాకర్, మెడబోయిన రజిత కుమారస్వామి, కుల పెద్దలు ఉప్పరి చిన్నస్వామి, ముదిరాజ్ సొసైటి అధ్యక్షులు హంస చంద్రయ్య, ఉప్పరి కొమురయ్య, ఉప్పరి వీరస్వామి, అన్నెబోయిన అనిల్, ఉప్పరి నర్సింహస్వామి, దాసరి అశోక్, చిన్న కేశవులు, రామ్‌చందర్, తాడెం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి మార్కెట్‌లో మక్కల కొనుగోలు ప్రారంభం



నర్సంపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

నర్సంపేట మార్కెట్ యార్డులో రేపటి నుంచి మక్కజొన్నలు, ఇతర వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లు పునఃప్రారంభం కానున్నట్లు మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్ తెలిపారు. మార్కెట్‌కు వచ్చే రైతులు గేటువద్ద ఎంటి రిజిస్టర్ నందు నమోదు చేసుకుంటేనే మార్కెట్‌కు అనుమతిస్తామన్నారు. ఉదయం 6గంటల నుంచి రాత్రి 9గంటలకు మాత్రమే అనుమతించబడునని రైతు సోదరులు, వ్యాపారస్తులు పై నిబంధనలు పాటించి మార్కెట్ నుండి పాలకవర్గానికి సహకరించాలని కోరారు.

## నేరాలు-దారుణాలు

## ఢిల్లీలో ముఖ్యమంత్రిని కలిసిన పడిదెల



నర్సంపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

నర్సంపేట నియోజకవర్గ నాయకుడు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వీరాభిమాని పడిదెల నవీన్‌రావు ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్చం అందించారు. స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డితో పాటు ఢిల్లీకి పోయిన నవీన్‌రావు, మహబూబాబాద్ ఎంపి బలరామ్‌నాయక్, స్థానిక ఎమ్మెల్యే దొంతిలతో కలిసి ఆయన సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు.

## గంజాయి దొంగల రిమాండ్

ఖానాపురం ఏప్రిల్ 18, ప్రభాతవార్త

గత సంవత్సరం నుండి తప్పించుకొని తిరుగుతున్న గంజాయి దొంగలను ఒరిస్సాలో అరెస్టు చేసి శనివారం రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ రఘుపతి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం గత సంవత్సరం చిలుకమ్మ నగర్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో 763 కిలోల గంజాయి పట్టుకోగా గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులైన మర్గెల్ రమేష్, మజ్జి కృష్ణ, నాయిని రమేష్‌లు తప్పించుకొని తిరుగుతుండగా సీపీ ఆదేశాల మేరకు డ్రాగ్ డిస్పోజల్ టీమ్ సహాయంతో ఒడిస్సా రాష్ట్రంకు వెళ్లి వీరిని అరెస్టు చేసి సీసీఎఫ్ ఏసీపీ సదయ్య ఆధ్వర్యంలో నేరస్తులను రిమాండ్‌కు పంపించినట్లు ఎస్ఐ రఘుపతి తెలిపారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలి



చెన్నారావుపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని నర్సంపేట ఏసీపీ రవీందర్‌రెడ్డి అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఏసీపీ చెన్నారావుపేటలోని సిద్దార్థ గురుకుల విద్యాలయాన్ని సందర్శించారు. గురుకులంలోని వ్యాన్‌లను పరిశీలించారు. అలాగే వ్యాన్ డ్రైవర్లతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ప్రతి వాహనానికి అన్ని రకాల పత్రాలు ఉండాలన్నారు. వాహనాలు కండీషన్‌గా ఉంటేనే ప్రయాణం సురక్షితంగా ఉంటుందన్నారు. డ్రైవర్లు సైతం రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. గమ్యం చేరేంత వరకు డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ సీఐ శ్రీనివాస్, స్థానిక ఎస్ఐ రాజేష్‌రెడ్డి, గురుకులం కరస్పాండెంట్ గోపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కర్ణాకర్‌రెడ్డి, ఏఎస్ఐ లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## జనగణన పై మూడు రోజుల శిక్షణ

నల్లబెల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

జన గణన 2027 కు సంబంధించిన తేదీలన్ల ప్రభుత్వం ఖరారు చేసిందని తాసిల్దార్ ముప్పు కృష్ణ పేర్కొన్నారు. మే 11 నుండి జూన్ 9వ తేదీ వరకు జనగణన కొనసాగుతుందన్నారు. జన గణన పై మూడు రోజు ల శిక్షణ శని ఆది మంగళవారాల్లో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలోని ఇండ్ల గణన చేయడం నిమిత్తం 85 హౌస్ లిస్టింగ్ బ్లాక్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 60 మంది రైతుల్లు పదిమంది సూపర్వైజర్లతో జన గణన చేయడం జరుగుతుందన్నారు. దీనికి సంబం ధించి ఈ మూడు రోజులు సూపర్వైజర్లకు ఎనమరేటర్స్ కు సూచనలు సలహాలు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి రవి. మండల ప్లానింగ్ తోపాటు స్టాటిస్టికల్ అధికారి అనిల్ కుమార్. జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వసంత వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కూలీలను ఆకర్షించలేకపోతున్న ఉపాధి హామీ

**నల్లబెల్లి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

పనుల కోసం కూలీలు వలస వెళ్లకుండా స్థానికంగా ఉండే దగ్గరే పనులను కల్పించేందుకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రభుత్వం కల్పించింది. చెరువుల పూడికతీతలు, మొక్కలు నాటే కార్యక్రమం, రహదారుల వెంబడి మొలుస్తున్న పిచ్చి మొక్కల తొలగింపు. వర్షపు నీరు భూమిలో ఎనికెందుకు రహదారులకు ఇరువైపులా కందకాలు తవ్వడం లాంటి మరె



న్నో కార్యక్రమాలకు వ్యవసాయ పనులు లేని సమయంలో పనులు కల్పించింది. జాబు కార్డు ను అందించి 100 రోజుల పని హామీ పేరుతో ఈ పనులు ముందుకు సాగినప్పటికీ ప్రస్తుతం ఈ పనులపై కూలీలు ఆసక్తి చూపకపోవడం పట్ల మండల అభివృద్ధి అధికారి ,పంచాయతీ అధికారులు ఉపాధి హామీ ఏపీవో, సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మండలంలోని అన్ని గ్రామాల తో కలిపి 6,869



జాబుకార్డులు ఉండగా ఉపాది. కూలీలు 10,215 వంది ఉన్నారు. ఉపాధి హామీ పనికి వచ్చే వాళ్ళు మాత్రం కేవలం 868 మంది కూలీలు మాత్రమే ఉపాధి హామీ పనిచేస్తున్నారు. ఉపాధి హామీ పనులు జరిగే ప్రాంతంలో అన్ని సౌకర్యాలతో కూడిన సదుపాయాలు ఉన్నప్పటికీ కూలీలు ఈ పనులపై ఆసక్తి చూపకపోవడం పట్ల పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక వ్యక్తి ఉపాధి హామీ కూలి పని చేస్తే రోజుకు ( సుమారు నాలుగు గంటలు ) రూ. 307/ కూలీ డబ్బులు ప్రభుత్వం చెల్లిస్తుందని అధికారులు అవగాహన కల్పిస్తున్నా కూలీలు సద్వినియోగప రచుకోవడం లేదని ఉపాధిహామీ ఏపీవో వెంకట్ నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. . ఉపాధి హామీ పనులకు అవకాశాలు సమృద్ధిగా ఉన్న వలస వెళ్లి పనులు చేసుకుంటున్నారే తప్ప కూలీలు స్థానికంగా ఉండే ఉపాధి హామీ పనులకు రావడం లేదు.

**-ఉపాధి హామీ పనులను సద్వినియోగపరుచుకోవాలి....**

కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంతో సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని ప్రతి జాబు కార్డు ఉన్న రైతు సద్వినియోగపరచుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని మండల ఇన్చార్జి ఎంపీడీవో అంబాల శ్రీనివాసరావు. మండల పంచాయతీ అధికారి పసరగొండ రవి కూలీలను కోరారు. . పారదర్శకంగా ఉపాధి హామీ పనులు జరుగుతాయని ఇందులో ఆన్లైన్ ఫీల్డ్ ఫోటో సిబ్బంది ఏర్పాటు చేసి ఉదయం 6 గంటల నుండి 10 గంటల లోపు ఈ పనులు చేసుకోవచ్చున్నారు. మండలంలోని 29 గ్రామ సర్పంచులు కార్యదర్శులు ఉపాధి హామీ పనులపై కూలీలకు, అవగాహన కల్పించి జిల్లాలోనే ఉపాధి హామీ పథకంలో నల్లబెల్లి మండలాన్ని అగ్రస్థానంలో నిలపాలని మండల అధికారులు సిబ్బందిని కోరారు. వ్యవసాయ పనులు లేని సమయంలో జాతీయ ఉపాధి హామీ పనులను సద్వినియోగపరచుకుంటే కూలీలకు ఆర్థిక చేయూత, వలసలు తగ్గి ఉన్నచోటే పనికి తగ్గ వేతనం అందుతుందని పలువురు నిపుణులు వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# దళితరత్న అవార్డు అందుకున్న శోభన్‌బాబు

**నర్సంపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా హైదరాబాదులోని రవీంద్రభారతిలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో నర్సంపేట పట్టణ వాసి దళిత ఉద్యమ నేత మైసి శోభన్ బాబుకు దళిత రత్న అవార్డు అందుకున్నాడు. దళితుల హక్కుల కోసం, అంటరానితనాన్ని రూపుమాపడం కోసం మనిషిని మనిషిగా చూసే రోజులు రావాలని కుల వివక్షతను కూకటీ వేళ్ళతో పాతర వేయాలని అహర్నిశలు పనిచేసిన దళిత ఉద్యమ నాయకుడు మైసి శోభన్ బాబుకు అవార్డు రావడం పలువురు సంతోషం వ్యక్తం చేశారు. స్వాతంత్రం సిద్ధించి డెబ్బై సంవత్సరాలు దాటిన కూడా ఇప్పటికీ ఇంకా కులవివక్షత పోలేదని అనునిత్యం గ్రామాలలో పట్టణంలో దళితులపైన కులవివక్షత కొనసాగుతూనే ఉన్నదని దేశంలో కులం పేరా మతం పేరా ఆకృత్యాలు ఆగడాలు అమానుశాలు జరుగుతున్నాయని అన్నారు. దళితుల రాజ్యం



వచ్చేంత వరకు నా పోరాటం కొనసాగుతుందని నాకు అవార్డు ఇచ్చిన అవార్డుకు సహకరించిన మిత్ర బృందానికి దళిత నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# టీబీ ముక్త్‌భారత్ అభియాన్ శిబిరం సద్వినియోగం చేసుకోవాలి

**తరిగొప్పుల, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :**

టీబీ ముక్త్ భారత్ అభియాన్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని క్షయవ్యాధి బారిన పడకుండా జాగ్రత్త పడాలని గ్రామసర్పంచ్ అర్జుల జ్యోతి రెడ్డి తెలిపారు. ప్రపంచ టి బి దినోత్సవాన్ని పురస్కరించుకొని తరిగొప్పుల ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో టిబి శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం సర్పంచ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సిద్దార్థరెడ్డి మాట్లాడుతూ టీబీవ్యాధికి సంబంధించి ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నట్లు, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, చెమటలు పట్టడం, గొంతు భాగంలో గడ్డలు ఏర్పడడం తదితర లక్షణాలు టిబివ్యాధికి సంబంధించినవని, అటువంటి వారు వెంటనే వైద్యపరీక్షలు నిర్వహించుకుని చికిత్సలు నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, డాక్టర్లు జయపాల్ రెడ్డి, పద్మావతి, శ్రీనివాస్, రాజేందర్, చంద్రారెడ్డి, ఏఎన్‌ఎం వసంతరాణి, వేణు ఆశాలు ప్రేమలత, శారద, పాల్గొన్నారు.

# ముగిసిన ఉప్పల మల్లన్న జాతర

**దేవరుప్పుల, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :**



దేవరుప్పులలో ఉప్పలమల్లన్న దేవాలయంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఉత్సవాలు శనివారం వసంతోత్సవంతో ముగిసాయి. ఈనెల 15న ప్రారంభమైన మల్లికార్జున స్వామి ఉత్సవాలు ధ్వజారోహణం, బసవముద్ద, స్వామివారి శావ తదితర కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. 16న స్వామి వారి ఊరేగింపు, ఎదురు కోళ్లు, శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారి దివ్య కళ్యాణమహోత్సవం కన్నుల పండువగా జరిగింది. కళ్యాణ మహోత్సవాన్ని అనేక మంది భక్తులు హాజరై తిలకించి పులకించిపోయారు. 17న గణపతిపూజ, పుణ్యావాచనం, పంచగవ్యం, రుద్రాభిషేకం, స్థాపితదేవత హవనం, రుద్ర హవనం, గ్రామ బలిహరణం, పూర్ణాహుతి, సదస్యం, స్వామివారి ఆలయంచుట్టూ బండ్లు తిరుగుట, తీర్థప్రసాద వినియోగం, మల్లికార్జునుడి దేవాలయం నుండి కామారెడ్డిగూడెం హనుమాన్ గుడి వరకు స్వామివారి సేవ, ఊరేగింపు తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. చివరిరోజు అయిన 18న శనివారం దీపోత్సవం, అగ్నిగుండాలు, ఏకాంతసేవలు, వసంతోత్సవం, రుత్విక్ సన్మానం కార్యక్రమాలు నిర్వహించారు. ఇటి కార్యక్రమాలను గ్రామంలోని భక్తులతోపాటు చుట్టుపక్క గ్రామాల నుంచి అనేకమంది భక్తులు పాల్గొని పునీతులయ్యారు. కార్యక్రమాలను ఆలయ పూజారి పెద్దాపురం వెంకటేశ్వరశర్మ నిర్వహించగా గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పద్మశాలీలు, గ్రామ పెద్దలు, ముఖ్యులు స్వామివారి సేవలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాలు

**బచ్చన్నపేట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :**

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని కాంగ్రెస్‌పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు అమ్రాజు భాగ్యలక్ష్మీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలు, రైతులు, విద్యార్థులు, పేదలకోసం ఆరు గ్యారంటీల పథకాలను అమలు చేస్తుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం (మహాలక్ష్మి), 200 యూనిట్ల ఉచిత విద్యుత్ (గృహజ్యోతి), రూ.500కే గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మఇళ్లు, యువవికాసం వంటి ముఖ్యమైన పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**రఘునాథపల్లి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :**

భానాజీపేట, మేకలగట్టు, రామరాయనిబంగ్లా, మండలగూడెం, ఖిలాషాపూర్, దాసన్నగూడెం గ్రామాలలోశనివారం గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్ చందర్‌రెడ్డి శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. మండలంలో కడియంశ్రీహరి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని దేవాదులనీళ్లతో రిజర్వాయర్లు నింపి రిజర్వాయర్ల ద్వారా చెరువుల నింపి చెరువుల ద్వారా పంట పొలాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా గ్రౌండ్ లేవెల్‌పెరగడం వల్ల నేడు ప్రతీఒక్కఎకరాకు సాగునీరు అందించారన్నారు. కార్యక్రమంలో కాంగ్రేస్‌పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసాన్‌పల్లి లింగాజి, మండలపార్టీ అధ్యక్షులు కోళ్ల రవిగౌడ్, మాజీ ఎంపీపీ మేకల నరేందర్, గాదే మహేందర్, మార్కెట్ డైరెక్టర్ తోటకూరి రమేష్, గోరిగే రవి, పైడిపల్లి కృష్ణ, మండెలగూడేం సర్పంచ్ డ్యాగల రాజశేఖర్, ఐకెపి అధికారులు వినీల, ముసిపట్ల ఎల్లస్వామి, ఆయాగ్రామాల సర్పంచ్‌లు, ఐకేపీ సభ్యులు పాల్గొన్నారు.

# డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు కృషి

**బచ్చన్నపేట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :**



డయాలసిస్ సేవలను మరింత చేరువ చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముమ్మరంగా కృషి చేస్తుందని సర్పంచ్ అల్వాల నర్సింగరావు తెలిపారు. శనివారం డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు పలు భవనాలను టిజిఎంఎస్డిఎం ఎఈ చంద్రశేకర్ పరిశీలించి ప్రభుత్వానికి నివేదకను అందించనున్నారని తెలిపారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్యం అందించేందుకు కొత్తకేంద్రాల ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని , డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయడంలో పలు అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. నాణ్యమైన యంత్రాలు కోసం భద్రత, సామర్థ్యంకోసం అధునాతన ఫీచర్లు ఉన్నయంత్రాల సేకరణ, నీటిశుద్ధి వ్యవస్థలో డయాలసిస్ ప్రక్రియలో కీలకమైన ఆర్వోవాటర్ ప్లాంట్ల ఏర్పాటు, వాటిని నిర్ణీత సమయాల్లో పరీక్షించడం ప్రత్యేక యంత్రాలు హెచ్ఐవి హెపటైటిస్ వంటి ఇన్ఫెక్షన్లు ఉన్న రోగులకోసం ప్రత్యేక మెషీన్ల కేటాయింపు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయికుమార్, పంచాయతీ సిబ్బంది అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతుల ప్రధానం

**నర్మెట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :**



రిపబ్లిక్ డే సందర్భంగా వివేకానంద టీచర్స్ అసోసియేషన్ నిర్వహించిన ఆన్లైన్ పోటీలలో బొమ్మకూరారు ఎంపీపీఎస్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి బహుమతులు అందుకున్నారు. నృత్యంలో భవిష్య టీం సభ్యులు భవిష్య, లక్ష్మీప్రసన్న, అక్షయ, అనన్య, లక్ష్మీ, మహేశ్వరి, యజ్ఞశ్రీ పాల్గొనగా వేషధారణలో బాలమణి స్టేజ తనుష్ ఉపన్యాస పోటీలలో ప్రతిభను కనబరిచి బహుమతులను అందుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మెరుగు రామరాజు, అంకం రాజకిరణ్ మాట్లాడుతూ సృజనాత్మకత ఆత్మవిశ్వాసం సాంస్కృతికత ప్రతిబింబించేలా అద్భుతం ప్రదర్శనలు చేశారని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాలోతు బుజ్జమ్మ, చందర్ విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడి నాగమణి, ఏఎన్‌ఎం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులు కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

**చిల్పూర్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :**

రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. శనివారం రాజవరం, చిన్నపెండ్యాల గ్రామాలలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే శ్రీహరి ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయరంగానికి పెద్దపీట వేస్తూ రైతు సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు3లక్షలవరకు రుణమాఫీ, రైతు భరోసా ద్వారా పెట్టుబడి సహాయం, సన్నాలకు బోనస్, మద్దతు ధరతో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, వ్యవసాయ యాంత్రికరణకు 50శాతం సబ్సిడీ వంటి పథకాలను అమలు చేస్తూ రైతుకు అండగా నిలుస్తుందని తెలిపారు. ప్రతిఒక్క రైతు దళారులకు అమ్మి మోసపోవద్దు అని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్‌రెడ్డి,పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఆర్డీవో వెంకన్న, పీడీ నూరోద్దీన్, తహసీల్దార్, ఎంపిడివో, వ్యవసాయశాఖ అధికారులు, నాయకులు, , రైతులు తదితరులు పాల్గొన్నారు.

# హేమాచలుని సన్నిధిలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి హరినాథ్

## ఆదివాసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విన్నవించిన అడ్వకేట్ ధనసరి నరసింహమూర్తి.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త ,**

హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హరినాథ్ కుటుంబ సమేతంగా చేరుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు, ఈవో మర్యాదపూర్వక స్వాగతం పలికారు. లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హరినాథ్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొడాలి శ్రీనివాస్, ములుగు జిల్లా న్యాయమూర్తులు కూడా పాల్గొన్నారు. ఈ క్రమంలో పినపాక మండలం ఆదివాసి న్యాయవాది డి.ఎన్. మూర్తి దొర , ఆదివాసి సంఘ నాయకులు దుబ్బ ముకేష్, మర్యాదపూర్వకంగా న్యాయమూర్తిని కలిసి ఆదివాసి ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను వివరించారు. రాష్ట్ర విభజన సమయంలో కోల్పోయిన భౌగోళిక ఆదివాసి గ్రామాల పరిస్థితులను వివరించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని విన్నవించారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో విలీనమైన నాలుగు



ముంపు మండలాల ప్రజలకు న్యాయసేవలు సులభంగా అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో ఎటపాక లేదా చింతూరులో కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ న్యాయమూర్తికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం ఆధ్యాత్మికతతో పాటు ఆదివాసి హక్కులు, ప్రజా సమస్యల పరిష్కారం, న్యాయసేవల విస్తరణ దిశగా ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలిచింది.

# క్షేత్రస్థాయిలోనే సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**.మంత్రి సీతక్క**



**ములుగు జిల్లా ప్రభాతవార్త:** ప్రజల సమస్యలను గ్రామాల్లోనే క్షేత్రస్థాయిలో పరిష్కరించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, వెంటనే పరిష్కారం కోసం సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు ఇస్తున్నామని తెలిపారు. శనివారం ములుగు మండలం రాయినిగూడెం గ్రామపంచాయతీ కార్యా లయంలో రాయినిగూడెం, కొత్తూరు, పంచోత్తులపల్లె గ్రామాలకు సంబంధించిన ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సర్వాపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలలో పెగడపల్లి, సర్వాపురం, అంకన్నగూడెం గ్రామాల ప్రజల సమస్యలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించి సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మారుమూల ప్రాంతాల్లో నివసించే ప్రజలు కార్యాలయాలకు రాలేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో గ్రామాలకే ప్రభుత్వ యంత్రాంగాన్ని తీసుకువచ్చి ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని చెప్పారు. స్థానిక సమస్యలను స్థానికంగానే పరిష్కరించడం ద్వారా ప్రజలకు తక్షణ ఉపశమనం లభిస్తుందని తెలిపారు. ఈ విధానం గ్రామాభివృద్ధికి దోహదపడుతుందని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ, ప్రజల సమస్యలను గ్రామాల్లోనే పరిష్కరించేందుకు ప్రజా దర్బార్ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రభుత్వ అధికారులు గ్రామాల్లోనే అందుబాటులో ఉండడం వల్ల సమస్యల పరిష్కారం వేగవంతమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ఆర్డీఓ వెంకటేష్, రాష్ట్ర పంచాయతీ రాజ్ డైరెక్టర్ భగవాన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు, అర్జీదారులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు

### సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా చర్యలు.

### విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం వైపు అడుగులు.

**వెంకటాపురం, ప్రభాతవార్త:** ఏజెన్సీ మండలం వెంకటాపురం పరిధిలోని గ్రామాల్లో నిరంతర విద్యుత్ సరఫరా కోసం సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏడిఈ బి. ఉమారావు తెలిపారు. గ్రామాల్లో ఎక్కడైతే ఓవర్‌లోడ్ సమస్యలు ఉన్నాయో, అక్కడ కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పారు. అలాగే మీటర్లు లేని వారు పీఎంజూవా పథకం ద్వారా దరఖాస్తు చేసుకుని ఉచితంగా మీటర్లు పొందవచ్చని సూచించారు. శనివారం మొర్రవానిగూడెం గ్రామంలో ఒక 25 కెవిఏ సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్, యాకన్నగూడెం గ్రామంలో మరో 25 కెవిఏ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. మొర్రవానిగూడెం సర్పంచ్ శ్యామల వినీత మాట్లాడుతూ విద్యుత్ శాఖ అధికారుల సేవలు అభినందనీయమని తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న విద్యుత్ సమస్యలను పూర్తిగా పరిష్కరించాలని కోరారు. అలాగే ఎదిర పంచాయతీ సర్పంచ్ పర్సిక శ్రీలత మాట్లాడుతూ సమ్మర్ యాక్షన్ ప్లాన్ ద్వారా విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్న అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ హనుమాన్ దాస్, లైన్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్, ఏఎల్ఎంలు ఫరీద్, దిలీప్, గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి

### హెచ్‌పీవీ టీకాపై అవగాహన కార్యక్రమం.



**వెంకటాపురం ప్రభాత వార్త,** ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సబ్ సెంటర్లలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సి హెచ్ సి వెంకటాపురం వైద్యాధికారి డా. శివాజీ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ టీకా ఎంతో కీలకమని, "ఒక టీకా మీ బిడ్డ భవిష్యత్తుకు రక్షణ కవచం" అని తెలిపారు. 14 సంవత్సరాలు పూర్తైన పిల్లలు 15 సంవత్సరాల లోపు తప్పనిసరిగా ఈ టీకాను వేయించుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల సమక్షంలో టీకా కార్యక్రమం నిర్వహించగా, చిరుతపల్లి1 బాలికలకు 21 మందికి, ఇతర గ్రామాల విద్యార్థినులకు 17 మందికి టీకాలు అందించారు. మొత్తం 38 మంది బాలికలు టీకా తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ సి వెంకటాపురం వైద్య సిబ్బంది మీనా రాణి, ఉష రాణి, శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది కోటిరెడ్డి, భారతమ్మ, రోజా రాణి, ఆదిలక్ష్మి, సరూప, సుశీల, పార్వతి పాల్గొన్నారు. బాలికల ఆశ్రమ పాఠశాల ఏఎన్ఎం వినోదతో పాటు రంగరాజపురం, మారికాల, నూగురు, అవునూరు, వెంకటాపురం పరిధిలోని ఆశా కార్యకర్తలు కూడా హాజరయ్యారు.

# ములుగు వార్త

# ఏజెన్సీ సివిల్ కేసులు ఏటూరునాగారం కేంద్రంగా నిర్వహణకు చర్యలు

### న్యాయవాదుల వినతిపై ఆర్డీవో సానుకూల స్పందన.



**ములుగు జిల్లా,ప్రభాతవార్త (క్రైమ్ బ్యూరో):** ఏజెన్సీ ప్రాంతాల్లోని సివిల్ కేసులను ఎటునాగారం కేంద్రంగా నిర్వహించాలని న్యాయవాదులు అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు న్యాయవాదులు రమేష్, రవీందర్ రెడ్డి, పూర్ణచందర్ రావు ములుగు జిల్లా ఆర్డీవో ఎన్. వెంకటేష్ ను కలిసి వినతి పత్రం అందజేసి అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఏజెన్సీ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా భూ సమస్యల పరిష్కారం కోసం ఏటూరునాగారం అనువైన కేంద్రంగా ఉంటుందని తెలిపారు. వెంకటాపురం, వాజేడు, మంగపేట, ఏటూరునాగారం,తాడ్వాయి మండలాలకు రవాణా సౌకర్యం సులభంగా ఉండటంతో ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. దూర ప్రాంతాల నుంచి కోర్టులకు హాజరు కావాల్సి రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. దీనిపై స్పందించిన ఆర్డీవో వెంకటేష్, సంబంధిత మండలాలకు చెందిన సివిల్ కేసులను ఏటూరు నాగారం కేంద్రంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

# 20 నుంచి 26 వరకు సంక్షేమ వారం నిర్వహణకు ఆదేశాలు.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 20 నుంచి 26 వరకు 7 రోజుల పాటు సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా నిర్వ హించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వహించి, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో పారిశుద్ధం, మరమ్మత్తులు, విద్యార్థులకు పోటీలు, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. రైతు రిజిస్ట్రీని 100 పూర్తి చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో ములుగు కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. జిల్లాలో షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, రైతు రిజిస్ట్రీలో 62 పురోగతి సాధించామని తెలిపారు.



# హెల్మెట్ భారం కాదు...బాధ్యత

## సీఐ ముత్యం రమేష్,

వెంకటాపురం రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకోవాలని

సీఐ ముత్యం రమేష్, ఎస్సై కొప్పుల తిరుపతి పిలుపు.

**వెంకటాపురం ప్రభాత వార్త.** రోడ్డు ప్రమాదాల నివారణ, నియంత్రణలో ప్రతి పౌరుడి బాధ్యత అత్యంత ముఖ్యమని సీఐ ముత్యం రమేష్ అన్నారు.అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ప్రజల్లో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా ప్రయాణికులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, సీటు బెల్టు పెట్టుకోవడం వంటి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని సూచించారు.హెల్మెట్ ధరిస్తే ప్రమాదం జరిగినప్పుడు తలకు తీవ్రమైన గాయాలు తగ్గి ప్రాణాపాయం నివారించవచ్చని తెలిపారు. వేగ పరిమితులను పాటించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని,



మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని హెచ్చరించారు.అలాగే వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్, ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ పత్రాలు కలిగి ఉండాలని, వాహనాన్ని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ట్రిపుల్ రైడింగ్, సీటు బెల్ట్ లేకుండా ప్రయాణించడం వంటి నిబంధనల ఉల్లంఘనలకు దూరంగా ఉండాలని అన్నారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా తమతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడే బాధ్యత వహించాలన్నారు. యువత ముఖ్యంగా రోడ్డు భద్రతపై మరింత అప్రమత్తంగా ఉండాలని, కుటుంబ సభ్యుల కోసం అయినా జాగ్రత్తగా వాహనం నడపాలని కోరారు.ప్రజలు "హెల్మెట్ భారం కాదు.. బాధ్యత" అనే సందేశాన్ని గుండెల్లో పెట్టుకుని సురక్షిత ప్రయాణాన్ని అలవాటు చేసుకోవాలని సీఐ ముత్యం రమేష్ పిలుపునిచ్చారు.ఈ క్రమంలో ప్రభాతవార్త దినపత్రిక 30వ వార్షికోత్సవం సందర్భంగా ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో వాసం నాగరాజు, వెంకటాపురం అర్బన్ రిపోర్టర్ బచ్చు రవిచంద్ర సిఐ ముత్యం రమేష్, ఎస్సై కొప్పుల తిరుపతి,ఇతర పోలీస్ అధికారులకు హెల్మెట్లు అందజేశారు.







## రామప్పలో ఎన్ ఎస్ జి అధికారులు

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::**

మండలంలోని పాలంపేట గ్రామంలో గల యునెస్కో గుర్తింపు పొందిన ప్రముఖ శైవక్షేత్రం రామప్ప దేవాలయంను శనివారం ఎన్ ఎస్ జి, ఆక్టోపస్ అధికారులు దర్శించుకున్నారు. దేవాలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ విశిష్టత శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వివరించారు. రామప్ప గార్డెన్ ఆవరణలో ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ గురించి కేంద్రపురావస్తు శాఖ అధికారులు వారికి వివరించారు. అధికారుల వెంట కేంద్ర పురావస్తు శాఖ అసిస్టెంట్ అర్కియాలజిస్ట్ సాయి క్రిష్ణ, సీఏ అజిత్, తహసిల్దార్ గిరిబాబు, ఆర్ ఐ రమేష్,టూరిస్ట్ పోలీస్ లు, రెవెన్యూ, పోలీస్, పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.

## భద్రతే ప్రాణ రక్షట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత

హెల్మెట్ ప్రాణ రక్షకుడు సీటు బెల్ట్ మీ కుటుంబానికి భరోసా"

పసర లో పోలీసుల విస్తృత వాహన తనిఖీలు

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మండలంలోని పసర పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం పోలీసులు విస్తృత వాహన తనిఖీలు చేపట్టి, రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకే ఆదేశాలు, డీఎస్పీ కిషోర్ సూచనల మేరకు పస్రా సీఐ దయాకర్ పర్యవేక్షణలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్.కె తాజుద్దీన్ ఆధ్వర్యంలో ప్రధాన కూడలి వద్ద విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో వాహనదారుల నిర్లక్ష్యం. ముఖ్యంగా కార్ డ్రైవర్లు సీటు బెల్ట్ లేకుండా డ్రైవింగ్ చేయడం, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా రాష్ డ్రైవింగ్ చేయడం, త్రిబుల్ రైడింగ్ చేయడం వంటి ఘటనలు కనిపించాయి. కొన్ని సందర్భాల్లో ఎలక్ట్రిక్ స్కూటీలపై ప్రయాణించే వారు కూడా హెల్మెట్ ధరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. "మేము దగ్గర్లోనే వెళ్తున్నాం", "ఇక్కడే స్థానికం" వంటి సాకులు చెబుతూ



హెల్మెట్ ధరించకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని అధికారులు తెలిపారు. అయితే ప్రమాదం ఎప్పుడు, ఎక్కడ జరుగుతుందో ఎవరూ ఊహించ లేరు. అలాంటి సమయంలో తలకు తీవ్ర గాయాలు తగిలి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని పోలీసులు హెచ్చరించారు. పోలీసులు వాహనదారులకు హెల్మెట్ ధరించడం ప్రతి ద్విచక్ర వాహనదారికి తప్పనిసరి. కారులో ప్రయాణించే వారు సీటు బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, త్రిబుల్ రైడింగ్ పూర్తిగా నిషేధం. ష్ డ్రైవింగ్ ప్రాణాలకు ప్రమాదకరం అన్నారుఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత. ఈ సందర్భంగా పోలీసులు భద్రతే ప్రాణ రక్షణ అని అన్నారు.

## ప్రపంచ వారసత్వ కట్టడాలను పరిరక్షించుకోవాలి

రామప్ప ఫోటో ఎగ్జిబిషన్ కార్యక్రమంలో తహసిల్దార్ గిరిబాబు

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::** ప్రపంచ వారసత్వ కట్టడాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తాహసిల్దార్ గిరిబాబు అన్నారు. ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పాలంపేట గ్రామంలోని యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయంలో కేంద్రపురావస్తు శాఖ ఆధ్వర్యంలో ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసిల్దార్ గిరిబాబు హాజరై ఫోటో ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పురావస్తు అధికారులు, మాట్లాడుతూ భారతదేశంలో మూడు వేలకు పైగా కేంద్రపురావస్తు శాఖ ఆధ్వర్యంలో వారసత్వ కట్టడాలను పరిరక్షిస్తున్నామని ఇందులో 43 యునోస్కో గుర్తించిన ప్రపంచ వారసత్వ కట్టడాలు ఉన్నాయని అందులో భాగంగా ప్రపంచ వారసత్వ కట్టడాల ఫోటో ఎగ్జిబిషన్ ను రామప్పలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వారసత్వ కట్టడాలను సంరక్షించడంలో ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఆర్కియాలజిస్ట్ సాయికృష్ణ, సీనియర్ సిఎ అజిత్, ఆర్ ఐ లు రమేష్, సుధాకర్, సీనియర్ అసిస్టెంట్ రాజు, కేంద్ర పురావస్తు, గార్డెన్, దేవాదాయ శాఖల సిబ్బంది,టూరిస్ట్ పోలీస్‌లు,టూరిజం గైడ్స్ పాల్గొన్నారు.

## చిన్నారికి చేయూతగా మంత్రి సీతక్క

మేడారం ప్రమాద బాధిత బాలుడికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం.

చెక్కు అందజేసిన మంత్రి సీతక్క.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త,** మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద జరిగిన ప్రమాదంలో కాలు దెబ్బతిన్న బాలుడి కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించింది. శనివారం ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంత్రి సీతక్క చేతుల మీదుగా దేవాదాయ శాఖ తరఫున చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ఈఓ ఒక ప్రకటన విడుదల చేస్తూ, ప్రమాదం జరిగిన వెంటనే బాలుడిని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి అత్యుత్తమ వైద్యం అందించామని తెలిపారు. చికిత్సకు సంబంధించిన ఖర్చులన్నింటినీ ప్రభుత్వం పూర్తిగా భరించిందని పేర్కొన్నారు.బాలుడి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అతని పేరుతో ఆర్థిక సహాయాన్ని ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా బ్యాంకులో జమ చేసినట్లు తెలిపారు. అలాగే కుటుంబ పోషణార్థం బాలుడి తల్లికి దేవాదాయ శాఖలో మేడారం



వనదేవతల సన్నిధిలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగం కల్పించి నెలకు రూ.18,000 వేతనం అందజేయనున్నట్లు వెల్లడించారు.బాలుడు పూర్తిగా కోలుకున్న అనంతరం నాణ్యమైన కృత్రిమ కాలు అమర్చడంతో పాటు, అవసరార్థం ఒక స్కూటీ కూడా అందజేయనున్నట్లు ఈఓ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., మేడారం పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, బాలుడి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రక్తదానం చేద్దాం.. ప్రాణాలను కాపాడుదాం.

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్,

### రక్తదాతల సేవాస్ఫూర్తి అభినందనీయమన్న కలెక్టర్



రక్తదానం ద్వారా నిండు ప్రాణాలను కాపాడవచ్చని, రక్తదాతల సేవ స్ఫూర్తి అభినందనీయమని జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్ దివాకర టి.ఎస్. తెలిపారు.శనివారం ములుగు గట్టమ్మ దేవాలయ సమీపంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, టీజీవో అసోసియేషన్, టీఎన్జీవో యూనియన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, మనం ఇచ్చే ప్రతి రక్తపు బొట్టు ఒక ప్రాణాన్ని కాపాడుతుందని, రక్తదానాన్ని కేవలం కార్యక్రమంగా కాకుండా సామాజిక సంస్క ృతిగా మార్చాలని పిలుపునిచ్చారు. ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, అత్యవసర వైద్య పరిస్థితుల్లో రక్తం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని కోరారు.జిల్లాలోని ప్రజలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు.అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు స్వయంగా రక్తదానం చేసి స్ఫూర్తిగా నిలిచారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ చంద్రశేఖర్, అడిషనల్ డీఆర్డీఓ శ్రీనివాస్, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, యువత, వైద్య బృందం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సేవా స్ఫూర్తి చాటిన చల్వాయి 5వ బెటాలియన్ రక్తదాన శిబిరంలో అగ్రస్థానం

గోవిందరావుపేట ప్రభాతవార్త.



జిల్లా కలెక్టర్ టీ స్ దివాక ర ఆధ్వర్యంలో, టీజీవో మరియు టీఎన్జీవో సంఘాల సహకారంతో తలసేమియా వ్యాధి రోగుల కోసం రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండలంలోని చల్వాయి 5వ బెటాలియన్ సిబ్బంది చురుకైన పాత్ర పోషించారు. కమాండెంట్ కె. సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు 5వ బెటాలియన్ అధికారులు మరియు సిబ్బంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు.ముఖ్యంగా, ఈ శిబిరంలో పాల్గొన్న వారిలో అత్యధిక సంఖ్యలో (సుమారు 50) రక్తదానం చేసిన యూనిట్‌గా 5వ బెటాలియన్ నిలిచింది అనే విషయం విశేషంగా చెప్పుకోదగ్గది.తలసేమియా వ్యాధి రోగులకు రక్తదానం ఎంత అవసరమో ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించబడింది. సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని అనేక ప్రాణాలను రక్షించే సేవలో భాగస్వాములయ్యారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బెటాలియన్ సహాయ కమాండెంట్ అనిల్ కుమార్, ఆర్ ఐ శ్రీనివాస్ చారి,ఆర్ ఎస్ ఐ లు సందీప్, రంజిత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# 15వ ఆర్థిక సంఘం నిధులు నిబంధనల మేరకే ఖర్చు చేయాలి

## డి యల్ పి ఓ వేదవతి

గీసుగొండ ప్రభాతవార్త .



గీసుకొండ మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులతో నిర్వహించిన అవగాహన సదస్సులో డివిజనల్ పంచాయతీ అధికారి ఖివేదవతిఖి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న 15వ ఆర్థిక సంఘం నిధులను కచ్చితంగా నిబంధనల మేరకే వినియోగించాలని స్పష్టం చేశారు. ఈ నిధులను కేవలం పారిశుద్ధం, తాగునీటి సరఫరా వంటి ప్రాధాన్యత కలిగిన అంశాలకు మాత్రమే ఖర్చు చేయాలని సూచించారు. అనంతరం వీటికి సంబంధించిన డిజిటల్ టోకెన్లను సర్పంచులకు అందజేశారు. 2026 27 సంవత్సరానికి సంబంధించి డిమాండ్ ఫిక్సేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా గ్రామములోని దుకాణ యజమానులకు లైసెన్సులు పొందిన తర్వాతే వ్యాపారాలు నిర్వహించవలసిందిగా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీలకు సంబంధించిన ప్రతి అంశాన్ని తప్పనిసరిగా ఆన్లైన్లో నమోదు చేయాలని ఆపరేటర్లను ఆదేశించారు. గ్రామాల్లో మంచినీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రతి గ్రామములో ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామ సభల్లో అభివృద్ధి కోసం సర్పంచులు, కార్యదర్శులు సమన్వయంతో ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి పాక శ్రీనివాస్, సర్పంచులు వీరగోని రాజ్ కుమార్, సుభాశ్, శ్రవణ్, రాఘవేందర్, స్వప్న, యమున, మానస, జ్యోతి, యాకయ్య, సతీష్, పంచాయతీ కార్యదర్శులు రాజేంద్ర ప్రసాద్, శరత్, మురళి, పృద్వి, అనిల్, సునీత, శ్రావణ కుమారి, లావణ్య, ఈపంచాయతీ ఆపరేటర్లు సురేష్, రాజేష్, రాకేష్, దీపిక తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

# క్షయ వ్యాధి పై అవగాహన ఉండాలి

## డిఎమ్ హెచ్ఓ డాక్టర్ బి సాంబశివరావు

వరంగల్ సిటి ఏప్రిల్18 ప్రభాతవార్త



క్షయ వ్యాధి పై ప్రతి ఒక్కరు అవగాహన కల్గి ఉండాలని వరంగల్ జిల్లా డిఎమ్ హెచ్ఓ డాక్టర్ బి సాంబశివరావు అన్నారు. ప్రజపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగముగా శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఖిల్లా వరంగల్ లో పర్యటించారు. భారతదేశంలో క్షయ వ్యాధి ఇప్పటికీ ఒక ప్రధాన ప్రజా ఆరోగ్య సవాలుగా కొనసాగుతోంది అన్నారు. ప్రజల్లో చాలా కేసులు గుర్తించ బడకుండా ఉండటం లేదా ఆలస్యంగా గుర్తించడం జరుగుతోంది తెలిపారు. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు, భారత ప్రభుత్వం టి బి ముక్త్ భారత్ అభయాన్ అనే 100 రోజుల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమములో ఎఐ ఆధారిత మ్యాపింగ్ ప్రకారం వరంగల్ జిల్లాలో 52 అధిక ప్రమాద గ్రామాలు, వార్డులు గుర్తించబడ్డాయి. ఈ గ్రామాలలో ఎక్స రే ద్వారా పరీక్షలు నిర్వహించి టీబీ వ్యాధిగ్రస్తులను గుర్తించారు. ఎక్స రే లో టీబీ లక్షణాలు ఉంటే తిరిగి తేమడ పరీక్ష చేసి సరైన చికిత్స అందిస్తున్నారని తెలిపారు. వివిధ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, వ్యాధి లక్షణాలు ఉన్న వారిని వెంటనే వైద్య ఆరోగ్య శాఖ నిర్వహిస్తున్న పరీక్షలు చేయించుకొని తగిన చికిత్సలు తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ వేద కిరణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటించడం వ్యక్తిగత బాధ్యత

## నగర ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ

వరంగల్ క్రైం ఎప్రిల్ 18 ప్రభాతవార్త



రోడ్డు నిబంధనలు పాటించడం వ్యక్తిగత బాధ్యతగా భావించాలని నగర ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న అరైవ్ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా శనివారం హనుమకొండ ట్రాఫిక్ పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎసిపి, సత్యనారాయణ, సి.ఐ సీతారెడ్డి లు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తున్న వాహన దారులను గుర్తించి, వారికి ప్రోత్సాహం అందించే విధంగా“ఆరైవ్ ఆలైవ్ ఛాంపియన్2026” స్టిక్కర్లను వారి వాహనాలపై అంటించి వాహనదారులకు పూలు అందించి అభినందించారు. వాహన దారులకు హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, వేగ పరిమితులను పాటించాల్సిన తీరుపై వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించే వారిని గుర్తించి ప్రోత్సహించడం ద్వారా ఇతరులకు స్ఫూర్తి కలిగించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా తెలిపారు. “ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా తమ ప్రాణాలను కాపాడుకోవడమే కాకుండా, ఇతరుల ప్రాణాలను కూడా రక్షి ంచగలరని అన్నారు. ప్రతి వాహనదారుడు ఛాంపియన్గా మారాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ ట్రాఫిక్ ఎస్. ఐ ఫసి, ఏ. ఎస్. ఐ శ్రీనివాస్తో పాటు ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# 14 గ్రామాల్లో సాగునీరు లేదు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టాలి

## బిఆర్ఎస్ సర్పంచ్ ల ఫోరం

## మండల అధ్యక్షుడు అజ్మీర ధరమ్ సింగ్

మహాముత్తారం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



మహాముత్తారం మండలంలోని మారుమూల 14 గ్రామ పంచాయతీల రైతులకు సాగునీళ్ల అందడం లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టాలని మండల బిఆర్ఎస్ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు అజ్మీరా ధరమ్ సింగ్ కోరారు. గోదావరి పరిరహక ప్రాంతంలో నివసిస్తున్న రైతులకు సాగునీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. చిన్న కాళేశ్వరం పథకంతో సాగునీరు అందకుండాచిన్న కాలేశ్వరం ఎత్తిపోతల పథకం ద్వారా కాటారం మండలంతో పాటు మహదేవపూర్ మండలం, మహముత్తారంలోని 10 గ్రామ పంచాయతీలకు సాగునీరు అందే అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. అయితే, మారుమూల గ్రామాలైన బోర్లగూడెం, పెగడపల్లి, రేగులగూడెం, స్తంభంపల్లి, సింగారం, నిమ్మగూడెం, యత్నారం, సింగంపల్లి, కనుకునూర్, రెడ్డిపల్లి, ప్రేమనగర్, నర్సింగాపూర్, మీనాజిపేట, గండికామారం రైతులకు ప్రత్యేక ఎత్తిపోతల పథకం మంజూరు చేయాలని కోరారు. 25 వేల ఎకరాల్లో 4 వేల ఎకరాలు మాత్రమే సాగుఈ 14 గ్రామ పంచాయతీల్లో 25 వేల ఎకరాల భూములు ఉండగా, వాటిలో 4 వేల ఎకరాలు మాత్రమే రెండవ పంట వరి సాగులో ఉన్నాయని ధరమ్ సింగ్ వివరించారు. ప్రతి గ్రామ పంచాయతీల్లో చెరువులు ఎండిపోయి ఉన్నాయన్నారు. రైతుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంతంలో ప్రత్యేక ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేసి రైతులను అభివృద్ధి దశలో తీసుకెళ్లాలని ఆయన కోరారు. ఈ ప్రాంతంలో అత్యధికంగా గిరిజన రైతులకు గత ప్రభుత్వం పోడు భూములకు పట్టాలు ఇచ్చిందని, ఈ పోడు పట్టాల్లో గిరి వికాస్ ద్వారా బోరు వెల్స్ మంజూరు చేయాలని కూడా ధరమ్ సింగ్ డిమాండ్ చేశారు.

# జనగణన 2027

## మొదటి దశ శిక్షణా శిబిరం ప్రారంభం

గీసుగొండ ప్రభాతవార్త.

గీసుగొండ మండలం, ధర్మారం గ్రామం, జిల్లా పరిషత్ హైస్కూల్లో 18.04.2026 నుండి భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మాకంగా చేపడుతున్న జనగణన 2027, మొదటి దశ (గృహ గణన) కు సంబంధించిన శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. మొదటి దశ గృహ గణన నిర్వహించడానికి గీసుగొండ మండలంలో మొత్తం 56 ఎన్యూమరేటర్లు, 10 సూపర్వైసర్లలు గా ప్రభుత్వ ఉపాధ్యాయులు నియమించబడ్డారు.. వారిని 2 బ్యాచ్లుగా విభజించి, మొదటి బ్యాచ్ కి ఈ నెల 18, 20, 21రెండవ బ్యాచ్ కి 23, 24, 25 తేదీలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించబడును. ఇందులో భాగంగా గీసుగొండ తహసీల్దార్ ఆధ్వర్యంలో మొదటి రోజు శిక్షణ నిర్వహించబడింది. గీసుగొండ, ఖిలా వరంగల్ మండల ఎన్యూమరేటర్లు, సూపర్ వైసర్లు 38 మందికి ఇద్దరు ఫీల్డ్ ట్రైనర్లు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యా శాఖాధికారి, ఖిలా వరంగల్ తహసీల్దార్, గీసుగొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారి పాల్గొన్నారు.




# యామన్పల్లిలో కొత్త బోర్ ఏర్పాటు

## ప్రజల ఇబ్బందులకు చెక్....

## సర్పంచ్ అట్టెం రమేష్ చొరవపై

## గ్రామస్తుల హర్షం...

మహాముత్తారం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



మండలంలోని యామన్పల్లి గ్రామ ప్రజల తాగునీటి కష్టాలకు ఎట్టకేలకు మోక్షం లభించింది. గత కొన్ని రోజులుగా గ్రామంలోని 1, 2 మరియు 4వ వార్డులలో ఉన్న బోర్ మోటార్లు చెడిపోవడంతో స్థానికులు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కిలోమీటర్ల దూరం వెళ్లి నీళ్ల తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్యను గ్రామస్తులు సర్పంచ్ అట్టెం రమేష్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన తక్షణమే స్పందించారు. పంచాయతీ నిధులతో యుద్ధప్రతిపాదికన చర్యలు చేపట్టి, ఆయా వార్డులలో కొత్త బోర్లు వేయించి తాగునీటి సరఫరాను పునరుద్ధరించారు. అంతేకాకుండా, గ్రామ స్మశాన వాటికలో కూడా నీటి సౌకర్యం లేక ఇబ్బందులు కలుగుతుండటంతో, అక్కడ కూడా ప్రత్యేకంగా కొత్త బోరు వేయించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించారు. తమ సమస్యను విన్న వెంటనే పరిష్కరించిన సర్పంచ్ అట్టెం రమేష్కు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రత్నం అ ఖిల్, పంచాయతీ కార్యదర్శి ఇంత్యాజ్ , వార్డు సభ్యులు పంగ దేవేందర్, పంగ పోచక్క, రాజయ్య, రత్నం లక్ష్మి ్మ, రత్నం అశోక్, రత్నం స్వరూప, కారోబార్ శ్రీనివాస్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు కాంగ్రెస్ మద్ధతు

**- బీజేపీ కుట్రలతో బిల్లు ఆగిపోయింది**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



ఇటీవల పార్లమెంట్‌లో చోటుచేసుకున్న పరిణామాలు అత్యంత ఆందోళనకరంగా ఉన్నాయని, మహిళా సాధికారతకు కాంగ్రెస్ మద్దతు తెలుపుతుందని, కానీ బీజేపీ కుట్రలతో బిల్లు ఆగిపోయిందని డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ అన్నారు. శనివారం రాష్ట్ర పీసీసీ సభ్యులు డా.లక్ష్మీనారాయణ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారతకు సంబంధించిన చట్టాలు, డీలిమిటేషన్ బిల్లు అంశాలను ఒకదానితో ఒకటి లింక్ చేయడం ద్వారా రాజ్యాంగ సవరణల విషయంలో అనవసరమైన రాజకీయ కుతంత్రాలు జరుగుతున్నాయని ఆయన విమర్శించారు. భారతదేశంలో ఉన్న సగభాగం ఉన్న మహిళలకు తీవ్ర అన్యాయం చేసింది బిజెపిపార్టీ అని అన్నారు. పార్లమెంట్ లో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ కాకుండా బీసీ లకు ప్రాధాన్యత కల్పించకుండా బీజేపీ ప్రభుత్వం కుట్ర పడుతుంది.మహిళల గౌరవానికి సంబంధించిన అంశాలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించడం తగదని, ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. 2023లో ఆమోదం పొందిన మహిళా బిల్లును తిరిగి వివాదాస్పదంగా ముందుకు తేవడం పట్ల కాంగ్రెస్ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ, బీసీ అన్ని వర్గాల న్యాయమైన హక్కులకోసం ఎప్పటికీ పోరాడుతుందని, రాహుల్ గాంధీ నాయకత్వంలో సమానత్వం, సమృద్ధి సాధించే లక్ష్యంతో ముందుకు సాగుతుందన్నారు.డీలిమిటేషన్ ప్రక్రియలో బీసీలకు సరైన ప్రాతినిధ్యం ఇవ్వకుండా అన్యాయం జరుగుతోందని, అలాగే మహిళలలో కూడా బీసీ మహిళలకు సముచిత స్థానం కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. నిన్న పార్లమెంట్‌లో జరిగిన పరిణామాలపై బీజేపీ ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. భారత అభివృద్ధిలో బిజెపి పార్టీ పాత్ర శూన్యం అన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్తో పోల్చడం తెలంగాణపై బిజెపి ప్రభుత్వాలుకున్న కపట ప్రేమ తెలుస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి పార్టీకి ఓటు అడిగే హక్కు లేదని, ఈ అంశాలన్నింటినీ రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ మేధావులకు స్పష్టంగా తెలియజేయడం జరిగిందని ఆయన తెలిపారు.సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దూడల సిద్దయ్య గౌడ్ పాల్గొని మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లును తప్పుడు విధానంలో ముందుకు తీసుకురావడం వల్లే అసలు లక్ష్యాలు దెబ్బతిన్నాయని ఆరోపించారు. అలాగే డీలిమిటేషన్ ప్రక్రియలో బీసీలకు స్పష్టమైన రిజర్వేషన్ హామీ లేకపోవడం, వారి హక్కులను పక్కన పెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాహూల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం

**జనగామ టౌన్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :**



బీజేపీ జనగామ పట్టణ అధ్యక్షులు బొమ్మకంటి అనిల్ ఆధ్వర్యంలో జనగామ చౌరస్తాలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను బీజేపీ నాయకులు దహనం చేశారు. ఈసందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి, సాధికారత కోసం 33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెడితే కాంగ్రెస్, ఇండీ కూటమి నేతలు అందరూ కలిసి మహిళా బిల్లును అడ్డుకుని బిల్లు పాస్ కాకుండా ద్రోహం చేయడాన్ని నిరసిస్తూ శనివారం జనగామ జిల్లా కేంద్రంలో భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగిందన్నారు. నిన్నటి రోజున పార్లమెంట్ సాక్షిగా మహిళల ఆత్మగౌరవం దెబ్బతినే విధంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిందని తెలిపారు. మహిళలకు కాంగ్రెస్‌పార్టీ నమ్మక ద్రోహంచేసిందని, దేశచరిత్ర లో నిన్నటి రోజు బ్లాక్ డే అని తెలిపారు. చట్ట సభల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని కాంగ్రెస్‌పార్టీ అడ్డుకుని మహిళాలోకానికి తీవ్ర అన్యాయం చేసిందని, వెంటనే కాంగ్రెస్‌పార్టీ ఇండీ కూటమి నేతలు క్షమాపణలు చెప్పాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ గతకొన్ని రోజులుగా 33శాతం మహిళా మహిళా బిల్లును అమోదింపజేసి మహిళలను చట్టసభల్లో అడుగుపెట్టించి నారీ శక్తిని భారత్ అభివృద్ధిలో భాగస్వాములు చేయడానికి ప్రయత్నాలు చేస్తుంటే మహిళల అభివృద్ధిని ఓర్వలేక కాంగ్రెస్‌పార్టీ ఇండీకూటమి నేతలు మహిళా బిల్లును అడ్డుకుని తాము మహిళా ద్రోహులమని మరో సారి నిరూపించుకున్నారని తెలిపారు. మహిళాలోకం మొత్తం ఏకమై కాంగ్రెస్‌పార్టీని దేశంలో లేకుండా తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు ఉమారాణి, భాగాల నవీన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దేవరాయి ఎల్లయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్దోజు జగదీష్, బీజేవైఎం నాయకులు సంతోష్, మహిళా నాయకులు జీవనజ్యోతి, రవికుమార్, డాక్టర్ వెంకటేశ్వర్లు, గంధం రాములు, జనార్దన్, మహేశ్, యువమోర్చా నాయకులు చందు, రాఘతర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతును రాజుచేయడమే ప్రజాప్రభుత్వ లక్ష్యం

**జనగామ రూరల్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త**



రైతులకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జనగామ మండలం పసరమడ్ల, ఎల్లంల, ఎర్రకుంట తండా, ఎర్రగోల్లపహాడ్ గ్రామాలలో ఐకెపి ద్వారా వడ్లకొనుగోలు కేంద్రాలకు ముఖ్యఅతిథిగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్ హాజరై ప్రారంభించారు. అనంతరం రైతులనుద్దేశించి రైతులకోసం మాట్లాడుతూ రైతులకు ఎల్లవేళల ప్రభుత్వం ఆధ్వర్యంలో అండగా ఉంటామన్నారు. ప్రజాప్రభుత్వంలో పేదలు, రైతులకు, మహిళలకు సంక్షేమ పథకాలు సకాలంలో అందుతున్నాయని తెలిపారు. రైతులు తమ ధాన్యం ఆరబెట్టుకుని మాయిశ్చర్ వచ్చే విధంగా చూసుకుని కేంద్రానికి ధాన్యం తరలించాలన్నారు. రైతులు మద్దతు ధర కావాలంటే ప్రభుత్వం కేటాయించిన వడ్లకొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలని రైతులకు తెలియచేశారు. కార్యక్రమంలో ఏపీఎం శంకరయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు మిద్దపాక ప్రియాంక కరుణాకర్, దేవునూరి సతీష్, శ్రీకాంత్ నాయక్, చిర్ర సత్యనారాయణ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ నామాల శ్రీనివాస్, సీసీ వెంకటేష్, స్వప్న, వివిధ గ్రామాల ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, మహిళా నాయకులు శిరీషరెడ్డి, వివిధ గ్రామాల రైతులు, మహిళలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రాహూల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం

**తరిగొప్పుల, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :**



మహిళల అభ్యున్నతికి, సాధికారతకోసం 33శాతం మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెడితే కాంగ్రెస్, ఇండియా కూటమి నేతలు మహిళా బిల్లును అడ్డుకుని బిల్లుపాస్ కాకుండా చేయడాన్ని నిరసిస్తూ తరిగొప్పుల మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. పార్లమెంట్ సాక్షిగా మహిళల ఆత్మగౌరవం దెబ్బతినే విధంగా కాంగ్రెస్‌పార్టీ వ్యవహరించి, చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని అడ్డుకుని మహిళాలోకానికి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ప్రధాని 33శాతం మహిళా బిల్లును అమోదింపజేసి మహిళలకు చట్టసభల్లో సముచితస్థానం కల్పించి నారీశక్తిని భారత్ అభివృద్ధిలో భాగస్వాములు చేయడానికి ప్రయత్నాలు చేస్తుంటే మహిళల నాయకత్వాన్ని ఓర్వలేక కాంగ్రెస్‌పార్టీ దాని మిత్రపక్షాలు మహిళా బిల్లును అడ్డుకుని తాము మహిళా అభ్యున్నతికి వ్యతిరేకులమని మరోసారి నిరూపించుకున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండలప్రధాన కార్యదర్శి పబ్బోజు రాంబ్రహ్మాచారి, కొన్నె రాజు, చిలువేరు వెంకటేష్ గౌడ్, పెద్దబోయిన రాజు యాదవ్, జీల సతీష్ యాదవ్, కావటిరాజు, భూక్య శ్రీకాంత్‌నాయక్, గుగులోత్ అనిల్ నాయక్, అంకం నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## మత్స్యయూనిట్లకు లబ్ధిదారుల ఎంపిక

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



ఇందిరా మహిళాశక్తి పథకం (పీఎంఎంఎస్‌వై) కింద మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్ లెట్, ఐస్‌బాక్స్‌తో కూడిన త్రిచక్ర వాహనం యూనిట్లకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్/జిల్లా స్థాయి కమిటీ (డీఎల్‌సీ) చైర్మన్ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధ్యక్షతన శనివారం నిర్వహించగా, అర్హులైన లబ్ధిదారులను లక్కీ డ్రా ద్వారా పారదర్శకంగా ఎంపిక చేశారు.ఈ సందర్భంగా జిల్లాకు 40శాతం సబ్సిడీకింద కేటాయించిన ఒక మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్ లెట్, రెండు ఐస్ బాక్స్‌తో కూడిన త్రిచక్ర వాహనం యూనిట్లకు గాను మొత్తం 21దరఖాస్తులు రాగా, వాటిలో ముగ్గురు లబ్ధిదారులను లక్కీ డ్రా ద్వారా నిష్పక్షపాతంగా ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారి రాణాప్రతాప్, డీఎల్సీ కమిటీ సభ్యులు, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుల, స్వయం సహాయక సంఘాలు, మహిళలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

**దేవరుప్పుల, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :**



దేవరుప్పుల మండలంలోని నీర్మాల గ్రామ బీఆర్‌ఎస్‌పార్టీ వార్డు సభ్యుడు కల్వల నగేష్, గ్రామ నాయకులు కాడబోయిన సోమయ్య శనివారం పీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్‌పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్టు ప్రకటించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండలఅధ్యక్షుడు నల్లశ్రీరామ్, బీసీసెల్ మండల అధ్యక్షులు కాడబోయిన గణేష్, విద్యాసాగర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలి

**బచ్చన్నపేట, ప్రభాతవార్త :**



ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులకు మద్దతుధర లభిస్తుందని ఏఎంసీ చైర్మన్ నల్లనాగుల శ్వేత, సాల్వాపూర్ సర్పంచ్ మిద్దెల శ్రీధర్ గౌడ్, లింగంపల్లి సర్పంచ్ మద్దికుంటరాధ, నారాయణపురం సర్పంచ్ పరిదె స్వప్న, బచ్చన్నపేట సర్పంచ్ అల్వాల నరసింగరావు తెలిపారు. శనివారం బచ్చన్నపేట, దబ్బగుంటపల్లి, నాగిరెడ్డిపల్లి, సాల్వాపూర్, లింగంపల్లి, నారాయణపురం గ్రామాలలో సర్పంచుల సమక్షంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం రవి, మండల సమాఖ్య అధ్యక్షురాలు మచ్చిమడ్ల స్వప్న, సిసిలు నరసింహులు, విజయలక్ష్మీ, యాదగిరి, రఘు, పార్టీలనాయకులు, కొనుగోలు కమిటీ మహిళలు రైతులు హమాలీలు పలువురు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

**బచ్చన్నపేట, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :**



ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.భారతీదేవి తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి, రెండో సంవత్సరం ఫెయిల్ అయిన విద్యార్థులకు మే 13నుండి జరిగే అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు సిద్ధం చేసేందుకు ఈనెల 18 నుండి మే 12వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎ ప్రతిరోజు ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంటవరకు అన్ని సబ్జెక్టులలో తరగతులు నిర్వహిస్తామని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సదుపాయం కూడా కల్పిస్తామని వెల్లడించారు.

# మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

**నర్సంపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని జీజీఆర్‌పల్లి బీఆర్ఎస్ మండల నాయకులు, మాజీ సర్పంచ్ తుత్తురు రమేష్ అన్నారు. శనివారం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మక్కలు ఆరబోసిన రైతుల కల్లాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ గురిజాల లో పి.ఎ.సి.ఎస్ ఆధ్వర్యంలో కే.సీ.ఆర్ ప్రభుత్వంలో మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి గురిజాలతో పాటు సొసైటీ పరిధిలో ఉన్న అన్ని గ్రామాల రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మక్కలు కొనుగోలు చేసి రైతులను గత కేసీఆర్ ప్రభుత్వం ఆదుకున్నదని అన్నారు.గతంలో జీ.జీ.ఆర్ పల్లి గ్రామంలో



రైతులకు ఇబ్బంది ఉండకుండా లారీలను తీసుకవచ్చి గ్రామంలోనే మక్కలు కే.సీ.ఆర్ ప్రభుత్వం కొనుగోలు చేసిందని గుర్తు చేశారు.ప్రస్తుతం గురిజాల సొసైటీ పరిధిలోని గ్రామాలలో రైతులు చాలామంది మక్కలు సాగు చేశారని కొనుగోలు కేంద్రం లేక రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి గురజాల సొసైటీ పరిధిలో మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి,న్యాయవాది మోటురి రవి,మాజీ ఎం.పి.టీ.సీ బండారి రమేష్,మండల నాయకులు కత్తుల కుమారస్వామి,మాజీ రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ అన్న రాజమల్లు,మండల పార్టీ ఉపాధ్యక్షుడు అల్లి రవి,వార్డు సభ్యులు దగ్గుల లింగన్న,యాదవ సంఘం అధ్యక్షుడు తుత్తురు సాంబయ్య,మిట్టపల్లి రాజు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పత్తి కుమారస్వామి,పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ కత్తుల వెంకటేశ్వర్లు,శీలం కట్టయ్య,బానోత్ జై కుమార్,తుత్తురు గోపాల్,మూలం ఐలయ్య,పురాణి నర్సయ్య,కర్జల కుమారస్వామి,గాలి ఎల్లయ్య పాల్గొన్నారు.

# 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడం ప్రజాస్వామ్య విజయమే

**నర్సంపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడాన్ని స్వాగతిస్తూ, దీనిని ప్రజాస్వామ్య శక్తుల విజయంగా అభివర్ణించవచ్చునని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య (ఏఐఎఫ్‌డబ్ల్యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ అన్నారు. శనివారం నర్సంపేట పట్టణంలోని మార్క్స్ కాలనీలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య (ఏఐఎఫ్‌డీడబ్ల్యూ)ముఖ్య కార్యకర్తల సమావేశం ఏఐఎఫ్‌డీడబ్ల్యూ జిల్లా కమిటీ సభ్యురాలు జన్ను విజయ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ మహిళలకు 33 రిజర్వేషన్ కల్పిస్తామని ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బిల్లు, వాస్తవానికి మహిళల సాధికారత కోసం కాకుండా రాజకీయ ప్రయోజనాల కోసం



రూపొందించబడిందని,ముఖ్యంగా ఈ బిల్లును డీలిమిటేషన్ ప్రక్రియతో అనుసంధానం చేయడం ద్వారా మహిళల హక్కులను అమలు చేయడంలో అనవసరమైన ఆలస్యం సృష్టించబడిందని అన్నారు.ఈ బిల్లు వీగిపోవడం ద్వారా కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ వైఖరి, మహిళల పేరుతో చేస్తున్న రాజకీయ ఎత్తుగడలు బహిర్గతమయ్యాయని,మహిళల హక్కులను నిజంగా అమలు చేయాలనే సంకల్పం ప్రభుత్వానికి లేకపోవడం స్పష్టమైందని అన్నారు. దేశంలో మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు - హింస, అసమానతలు, ఆర్థిక కష్టాలు - రోజురోజుకీ పెరుగుతున్నాయని,ఇలాంటి సమయంలో మహిళలకు తక్షణ రాజకీయ ప్రతినిధిత్వం అవసరం. కానీ కేంద్ర ప్రభుత్వం మాత్రం వాగ్దానాలు చేస్తూ వాటిని అమలు చేయడంలో విఫలమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దేశంలోని మహిళలను అవమాన పరిచే విధానాలను మానుకొని తక్షణమే మహిళా రిజర్వేషన్‌ను ఎటువంటి షరతులు లేకుండా తక్షణమే అమలు చేయాలని, డీలిమిటేషన్ వంటి ప్రక్రియలతో మహిళా హక్కులను అనుసంధానం చేయకూడదని, మహిళల సాధికారతకు స్పష్టమైన కాలపరిమితి గల కార్యాచరణ ప్రణాళికను ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు మైదం పద్మ, గణిపాక బిందు, బెజ్జంకి పుష్ప, కాకి కోమల, పిట్టల పద్మ, లక్ష్మి, శారద తదితరులు పాల్గొన్నారు.

# మక్కల కొనుగోలులో ప్రభుత్వం నిర్లక్ష్యం

**-మాజీ ఎంపిపి గటిక అజయ్‌కుమార్**

**నెక్కొండ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**



మక్కల కొనుగోలుపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని మాజీ ఎంపిపి గటిక అజయ్‌కుమార్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డు (మార్కుపేడ్) ద్వారా రైతులు తీసుకువచ్చిన మక్కజొన్నను సకాలంలో కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.మార్కెట్ యార్డులో సుమారు 80,000 మక్కజొన్న బస్తాలు పేరుకుపోయినట్లు అంచనా వేస్తున్నారు. కిలోమీటర్ల మేర ట్రాక్టర్లలో మక్కజొన్నను రోడ్లపై నిలిపి రైతులు పడిగాపులు కాస్తున్నారని, ప్రతి రోజు రైతులు ధర్నాలు నిర్వహిస్తూ తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు.కొనుగోలు ప్రక్రియలో ఆలస్యం, తగిన సదుపాయాల లేమి, అధికారుల నిర్లక్ష్యం కారణంగా వర్షాలు కురిస్తే మక్కజొన్న తడిసిపోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎండలు తీవ్రంగా ఉండడంతో వడదెబ్బ తగిలే అవకాశం ఉన్నందున మార్కెట్ యార్డులో తాగునీరు, నీడ వంటి ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.అకాల వర్షాల సమయంలో మక్కజొన్నను రక్షించేందుకు టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని, లేదంటే ప్రభుత్వం మరియు ప్రజాప్రతినిధులు బాధ్యత వహించాల్సి ఉంటుందని రైతులు హెచ్చరిస్తున్నారని తెలిపారు. అలాగే రైతులకు గన్నీ బ్యాగులు సరఫరా చేయాలని కోరారు. మార్కెట్‌లో నిల్వలు పెరుగుతున్న కారణంగా రైతులు తక్కువ ధరలకు ప్రైవేట్ వ్యక్తులకు అమ్మాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు సరైన విధంగా కొనుగోలు జరగకపోవడంతో రైతులు నష్టపోతున్నారని, వరి, పత్తి పంటల దిగుబడులు తగ్గడంతో మక్కజొన్నపై ఆశలు పెట్టు కున్న రైతులకు నిరాశ ఎదురవుతోందని విమర్శించారు. మక్కజొన్న కొనుగోలుపై ప్రభుత్వానికి స్పష్టమైన ప్రణాళిక లేదని ఆయన పేర్కొన్నారు.రెడ్లవాడ, దీక్షకుంట్ల, సూరిపల్లి, అలంకానిపేట, చంద్రుగొండ ప్రాంతాల్లో అదనపు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే రైతుల ఇబ్బందులు తగ్గుతాయని సూచించారు. మార్కెట్‌పై అవగాహన ఉన్న సీఈఓను రెడ్లవాడకు బదిలీ చేయడం వల్ల సమస్యలు మరింత పెరిగాయని, వెంటనే అవగాహన ఉన్న సీఈఓ ను, కొత్త సీఈఓ ను మక్కజొన్న కొనుగోలు అయ్యేంత వరకు తిరిగి నియమించాలని ఆయన డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి మక్కజొన్న కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు న్యాయం చేయాలని గటిక అజయ్ కుమార్ కోరారు.

## వారంతపు సంత అభివృద్ధి పనులు ప్రారంభం

**నెక్కొండ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

నెక్కొండ వారాంతపు సంత లో జంగిల్ కటింగ్, అంతర్గత రోడ్లు గ్రౌండ్ లెవెలింగ్ పను లను సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ ప్రారంభించారు. చాలా సంవత్సరాల నుంచి సమస్యల వలయంలో చిక్కుకున్న సంతను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడంతో పాటు మౌలిక వసతుల కల్పన కు కృషి చేస్తామని



చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లావుడ్య తిరుమల్ , కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరు సాయికృష్ణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొనిజేటి భిక్షపతి, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వల్లా రఘోత్తంరెడ్డి, ఉప సర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్, గ్రామ కార్యదర్శి దయ్యాల సదానందం, వార్డు సభ్యులు మహమ్మద్ అమీర్, యాట శ్రావణి వినీత్, భూక్య రవి, చల్ల విష్ణు, దేవన బోయిన విజేందర్, కందిక ఉమా వెంకన్న, మార్కెట్ డైరెక్టర్ బొమ్మెర బోయిన రమేష్ యాదవ్ ,కాంగ్రెస్ నాయకులు పోరండ్ల శ్రీనివాస్, నాదెండ్ల ప్రసాద్ ,పాష తదితరులు పాల్గొన్నారు.




## యువజన ఉత్సవాలలో విద్యార్థినీల ప్రతిభ



**నర్సంపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

కాకతీయ విశ్వవిద్యాలయంలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ స్థాయిలో నిర్వహించిన ఉత్సవాలలో బాలాజీ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు అత్యంత ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ మోర్తాల రామ్‌రాజ్ తెలిపారు. గంధం భవ్యశ్రీ ఫోటో ఎగ్జిబిషన్ విభాగంలో ప్రథమ బహుమతి, ఆకుల కావ్య మోనో యాక్షన్ విభాగంలో ద్వితీయ బహుమతి సాధించి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రతాపరెడ్డి, యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈ.సత్యనారాయణల చేతుల మీదుగా బహుమతి తీసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటుచేసిన అభినందన సభలో విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తో పాటు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్ అధ్యాపకులు రవీందర్, రాజకుమార్, సురేష్, ప్రవీణ్, శేషు, మధులతో పాటు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి పార్టీ ఆవిష్కరణకు తరలిరావాలి



**నర్సంపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

సామాజిక తెలంగాణ ధ్యేయంగా సర్వోదయ తెలంగాణ సాధన లక్ష్యంగా నూతన రాజకీయ వరవడి దిశగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నాయకత్వంలో ఈ నెల 25వ తేదిన నూతన పార్టీ ఆవిష్కరణ సభకి వందలాదిగా తరలాలని తెలంగాణ రాష్ట్ర జాగృతి నాయ కులు డా.బోడ అనిల్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం నర్సంపేటలో మహిళలతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. నర్సంపేట బిడ్డలందరూ తరలి వెళ్లి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## గీతాంజలి విద్యార్థులకు అవార్డుల పంపిణీ



**నర్సంపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

విద్యా సంవత్సరం చివరి రోజును పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థులకు విభాగాల వారీగా అవార్డులు పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు తెలిపారు. శనివారం పాల్గొని విద్యార్థులకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుమతులు అనేవి మన బాధ్యతను మరింత పెంచుతాయని బహుమతులు అందుకున్న ప్రతి ఒక్క విద్యార్థి వాటిని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ఇంకా ఎన్నో విజయాలు సాధించి ఎన్నో బహుమతులు పొందాలని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్ రాజేష్ మాట్లాడుతూ ఈ అవార్డు పంపిణీ కార్యక్రమం సర్వసాధారణంగా నిర్వహించకుండా ప్రతి తరగతిలో ఉండే ఒక్కో విద్యార్థికి ఒక్కో కళ ఉంటుంది వారికి ఏ విభాగంలో ఆసక్తి ఉండి రాణిస్తున్నారో గుర్తించి వారికి తగిన విధంగా బహుమతులను ప్రదానం చేయడం జరిగిందన్నారు. కనుక మీలో ఉన్న ప్రతిభకు సాన పెడితే మీరు అద్భుతాలు సాధిస్తారని విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు విద్యార్థులు కనబరిచిన ప్రతిభను కొనియాడారు.

# సీఎం సభను విజయవంతం చేయాలి

టేకుమట్ల ఏప్రిల్ 18 ప్రభాతవార్త:

ఈనెల 20న కాటారంలో జరిగే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలని. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడుతూ. ఈనెల 20న కాటారంలో జరగబోయే. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు అధిక సంఖ్యలో జన సమీకరణ చేయాలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్



ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీ పథకాల గురించి జనాలకు తెలియపరచి. చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ లో అధిక జన సమీకరణ చేకూర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి సుదర్శన్ గౌడ్, టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, చిట్యాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంతుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాదర్ల అశోక్, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులదాహార్తి తీర్చేందుకు చలివేంద్రం

**సర్పంచ్ నక్క భాస్కర్**

చిట్యాల, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :



ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని మండలంలోని నైన్ పాక సర్పంచ్ నక్క భాస్కర్ అన్నారు. బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నక్క భాస్కర్ మాట్లాడుతూ వేసవిలో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. చలివేంద్రాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గడ్డి రాములు, వార్డు సభ్యులు నూక రజిత, వీరన్న, గుడి చైర్మన్ కట్టె కోళ్ల మొండయ్య, అర్చకులు పెండేలా ప్రభాకర చార్యులు, కార్యదర్శి విష్ణువర్ధన్, గ్రామస్తులు తొట్ల ఎర్రయ్య, రాయరాకుల రమేష్, నగునూరి వెంకటేశ్వర్లు, నూకరాజు, గొర్రె అనీల్ యాదవ్, తొట్ల మల్లయ్య, కారోబార్ శంకర్, అంగన్వాడి టీచర్లు, గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ కార్యక్రమం ఏర్పాటు

మొగుళ్లపల్లి, ప్రభాతవార్త, ఏప్రిల్ 18:



మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం జనగణనపై ఎన్యేమారెట్లకు, సూపర్వైజర్లకు మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ సునిత తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అసిస్టెంట్ ఛార్జ్ అధికారి సురేందర్, ఎంఈఓ కుమారస్వామి, ఎఎస్ఓ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తీరినా తాగునీటి కష్టాలు...!

**పోలంపల్లి గ్రామంలో బోర్‌మోటార్ సమస్య పరిష్కారం...**

మహాముత్తారం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త



మహాముత్తారం గ్రామ పంచాయతీ పరిధిలోని పోలంపల్లి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు శనివారం తీవ్రమైన పరిష్కారం దొరికింది. గత కొన్ని రోజులుగా బోర్‌మోటార్ చెడిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని సర్పంచి దృష్టికి తీసుకెళ్లగానే వెంటనే స్పందించిన సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు కొండగొర్ల బాపు కొత్త బోర్‌మోటార్ వేయించి, తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కొండగొర్ల బాపుని అభినందించి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సర్పంచి స్పందన వల్ల మా గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా పోయిందన్నారు. ఇలాంటి త్వరిత చర్యలకు మా ధన్యవాదాలు అని స్థానికులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచి రామినేని పూజిత కృష్ణంరాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు, గిరిజన సహకార సంస్థ డైరెక్టర్ రాంనేని వెంకట్రజం, నాయకులు మానేటి బాపు, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, కారోబార్ ఫసిల్ తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుండి తెలంగాణ ఓపెన్ స్కూల్ పరీక్షలు

**వెల్లడించిన కోఆర్డినేటర్ సోమలింగం**

కాటారం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షలు రేపటి నుంచి ప్రారంభం కానున్నాయి. మహాదేవపూర్, మహాముత్తారం, కాటారం మరియు మల్హార్ మండలాల విద్యార్థులకు కాటారంలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కోఆర్డినేటర్ సోమలింగం తెలిపారు. విద్యార్థులు తప్పనిసరిగా హాల్ టికెట్‌తో పాటు ఐడి ప్రూఫ్‌ను వెంట తీసుకురావాలన్నారు. పరీక్షకు ఒక గంట ముందుగా హాజరై ఉండాలన్నారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురాకూడదని సూచించారు. పరీక్షా సమయాలను హాల్ టికెట్‌లో సరిగ్గా చూసుకోవాలన్నారు. అన్ని నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని కోఆర్డినేటర్ సోమలింగం విద్యార్థులను కోరారు.

## డిజిటల్ సెన్సెస్ ను పారదర్శకంగా నిర్వహించాలి

**తహసిల్దార్ వసంతరావు.**

చిట్యాల, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:

డిజిటల్ సెన్సెస్ ను ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్ లు పారదర్శకంగా నిర్వహించాలని తహసిల్దార్, మండల సెన్సెస్ ఇన్చార్జి అధికారి టీ వసంతరావు అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో సెన్సెస్ గణన ఎన్యూమరేటర్ ల శిక్షణ తరగతులు శనివారం ప్రారంభమయ్యాయి. సమావేశానికి ముఖ్య అతిథులుగా తహసిల్దార్, వసంతరావు, ఎంపీడీవో జయశ్రీ, ఎంఈఓ రఘుపతి లు హాజరై మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జనగణన మొదటి విడత ఇండ్ల



గణనా 38 మంది సభ్యులతో సెన్సెస్ పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. కోవిడ్ 19 కారణంగా 2021 జరగాల్సిన సెన్సెస్ దేశవ్యాప్తంగా 2027 జరుగుతుందని చెప్పారు . రెండు దశల్లో సెన్సెస్ జరగనుందని, మొదటి దశ ఏప్రిల్ నుండి సెప్టెంబర్ 2026 వరకు గృహ గణన, రెండవ దశ ఫిబ్రవరి నుండి జనగణన జరుగుతాయని పేర్కొన్నారు. ఈ డిజిటల్ గణన ఎవరి సహాయం లేకుండా ఆన్లైన్ పోస్టర్ ద్వారా స్వయంగా నమోదు చేసుకునే సదుపాయం కల్పించినట్లు పేర్కొన్నారు. సమావేశంలో మండల్ ఫీల్డ్ ట్రేడర్స్ ప్రవీణ్ కుమార్, కల్పన, ఎంపీ ఎస్ఓ సాయికిరణ్, గిర్ధవర్ రాజేందర్, జిపిఓ రాజు, టెక్నికల్ అసిస్టెంట్ ప్రశాంత్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## కుటిల బుద్ధి చూపెట్టిన కాంగ్రెస్ పార్టీ

టేకుమట్ల ఏప్రిల్ 18 ప్రభాత:



చట్టసభలో నియోజకవర్గాల పెంపు, మహిళా రిజర్వేషన్ లు అమ్ములుకు సంబంధించిన 131 వ రాజ్యాంగ సవరణ బిల్లును అడ్డుకొని. కాంగ్రెస్ పార్టీ కుటిల బుద్ధి చూపెడుతుందని. బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గుర్రపు నాగరాజ్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా టేకుమట్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు ఇస్తూ. కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం బిజెపి మండల అధ్యక్షులు గుర్రం నాగరాజు గౌడ్ మాట్లాడుతూ. చట్టసభలో సీట్ల పెంపు, పెంచిన సీట్లలో మహిళా రిజర్వేషన్ అమలుకు సంబంధించిన 131 వ రాజ్యాంగ సవరణ బిల్లును అడ్డుకొని. కాంగ్రెస్ మహిళా విరోధి బుద్ధి మరోసారి చూపెట్టుకున్నారు. ఈ బిల్లు పాసై అమలు జరిగితే లోకసభలో దాదాపు 300 మంది మహిళలకు ప్రాతినిథ్యం దక్కే అవకాశం ఉందన్నారు. అందులో సుమారు 70 మంది ఎస్సీ, ఎస్టీ మహిళలకు ప్రాతినిథ్యం దక్కేది దేశవ్యాప్తంగా వేల సంఖ్యలో చట్టసభలో మహిళలకు ప్రాతినిథ్యం దయచేది. ఇలాంటి బిల్లును అడ్డుకున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాళ్ళు చెప్పే మహిళ సాధికారత మహిళలను మోసం చేయడం అని నిరూపించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండలాధ్యక్షులు దేశెట్టి గోపాల్, జిల్లా నాయకులు కూర సురేందర్ రెడ్డి, మాజీ బీజేవై మండల అధ్యక్షులు పంజాల కుమార్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బండారి సమ్మయ్య, సుబ్బక్క పల్లి గ్రామ సర్పంచ్ బొడ్డు రాజేందర్, బిజెపి నాయకులు గనిగంటి వెంకటేష్, శ్రీను, రమేష్, దేశెట్టి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రానికి బస్సు సౌకర్యం కావాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం

టేకుమట్ల ఏప్రిల్ 18 ప్రభాతవార్త:

టేకుమట్ల మండల కేంద్రం నుండి భూపాలపల్లి జిల్లా కేంద్రానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కావాలని. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కు శనివారం సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మారపెల్లి మల్లేష్ మాట్లాడుతూ. టేకుమట్ల మండల కేంద్రం నుండి భూపాలపల్లి జిల్లా కేంద్రానికి వెళ్లడానికి ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారని. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దృష్టికి తీసుకువెళ్లగా. ఆర్టీసీ డిపో మేనేజర్ తో మాట్లాడి. బస్ సౌకర్యం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే చిట్యాల మండల కేంద్రంలో ఉన్నటువంటి ఐ సి డి ఎస్ ఆఫీసును జిల్లా కేంద్రానికి మార్చడం వలన అంగన్వాడి టీచర్లకు, ఆయాలకు జిల్లా కేంద్రానికి వెళ్లడానికి చాలా ఇబ్బంది పడుచున్నారు. ఐ సి డి ఎస్ ఆఫీసును చిట్యాల మండల కేంద్రానికి తరలించాలని ఎమ్మెల్యే ను కోరారు.



# సామాజిక, ఆర్థిక సర్వే బిల్లులు చెల్లించాలి

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్18,(ప్రభాతవార్త): తెలంగాణలో సామాజిక, ఆర్థిక సర్వేలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సంబందించిన బిల్లులు వెంటనే చెల్లించాలని టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సారెడ్డి రామలింగారెడ్డి కోరారు. శనివారం జనగణన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ మండల ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన సమయంలో బిల్లులు చెల్లించాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం



చేశారు. ఈ సందర్భంగా రామలింగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 2024నవంబర్‌లో నిర్వహించిన సామాజిక, ఆర్థిక సర్వేకి సంబందించిన రెమ్యునరేషన్ ఇంత వరకు చెల్లించకపోవడం బాధాకరం అన్నారు. అనేకసార్లు అధికారులకు విన్నవించినా ఎలాంటి చెల్లింపులు జరుగలేదని విమర్శించారు. ఇప్పటికైనా ఉపాధ్యాయులకు రావాల్సిన రెమ్యునరేషన్‌ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, నాగరాజు, చాంప్ల, నరేష్, శ్రీనివాసరావు, సత్యనారాయణ రెడ్డి, వీరబ్రహ్మం, రాజేశ్వర్, రాము, రామకృష్ణ, సత్యవతి, అన్నపూర్ణ, ప్రతిభ, గీతావాణి, శివరంజని, సంధ్య, వాణి, రాజకుమారి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## వేసవిలో నీటికొరత నివారణకు కట్టుదిట్టమైన చర్యలు

**-జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొ**

మరిపెడ,ఏప్రిల్18,(ప్రభాతవార్త):



వేసవిలో నీటిఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొ అధికారులను ఆదేశించారు. శనివారం మండలంలోని గుర్రప్ప తండాలో పర్యటించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ మిషన్ భగీరథ ట్యాంకు కు సంబందించిన నిచ్చెన మరామత్తు పనులను అత్యవసరంగా పూర్తిచేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీటి సరఫరా చేయాలన్నారు. వేసవిలో నీటి అవసరం పెరుగుతున్న కారణంగా ప్రతి గ్రామంలో నీటి వనరులు సమర్ధంగా వినియోగించుకోవాలని, లోపాలు ఉంటే గుర్తించి పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఎంపిఓ సోంలాల్, మిషన్ భగీరథ ఏఈ హతిరాం, గ్రామ కార్యదర్శి హారికతట పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే

మహబూబాబాద్ రూరల్,ఏప్రిల్18,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ పట్టణంలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా కృషిచేస్తున్నామని, వెనుక బడిన విద్యార్థులను గుర్తించి వారికి నేర్పుదాం.. నేర్చుకుందాం అనే వినూత్న కార్యక్రమం ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో ఉన్న ఆసక్తిని మరింత మెరుగుపరిచి వారిలో మానసిక స్థైర్యాన్ని పెంచే విధంగా దోహదపడుతుందని తెలిపారు. వేసవిలో విద్యార్థులు ఇంటివద్ద ఉన్నసమయంలో వడదెబ్బ తగుల కుండా, ఈతల కోసం చెరువుల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తపడాలని సూచించారు. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా మైండ్ స్పార్క్‌ప్రోగ్రామ్ ద్వారా ఏఐతో కంప్యూటర్ శిక్షణ అందించడం జరుగుతుందని దీనిని వేసవి కాలంలో పిల్లలు ఇంటి వద్ద నేర్చుకునే విధంగా ప్రోత్సహించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాందాస్, ఈరు రమేష్, శంకర్, రాములు తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బయ్యారం అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు సీమంతం

బయ్యారం,ఏప్రిల్18.1

బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని హన్మంతునిగడ్డ అంగన్వాడి కేంద్రంలో గర్భవతులకు సీమంతం కన్నుల పండుగగా నిర్వహించారు. గర్భిణీలకు పసుపు, కుంకుమ, స్వీట్లు, పూలు, పండ్లు, చీర, గాజులతో సాంప్రదాయబద్ధంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోతు శంతికిషన్‌నాయక్, జగ్గుతండా సర్పంచ్ బొల్లి జయంతివెంకటకృష్ణలు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు సీమంతం ద్వారా పుట్టింటి వద్ద అందాల్సిన అపూర్వ గౌరవం అంగన్వాడి కేంద్రంలో అందాలని ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈవేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా గర్భిణీలు ఎక్కువగా నీరు త్రాగాలని, ప్రతి నెల క్రమం తప్పకుండా డాక్టర్ చెకప్ చేయించుకోవాలని గర్భిణీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎనుగుల ఉమ, అంగన్వాడి టీచర్లు విజయ, లలిత, మంగమ్మ, కమలమ్మ, పద్మ, స్వప్న, పద్మా, ఆశావర్కర్ ముకుంద తదితరులు పాల్గొన్నారు.



## నర్సింహారావు మృతి బాధాకరం

**-నివాళులు అర్పించిన రాజకీయ పార్టీలు**

గార్ల,ఏప్రిల్18,(ప్రభాతవార్త):



గార్లకు చెందిన మాజీ మండల కార్యదర్శి, సీనియర్ నాయకులు పోతుల నర్సింహరావు అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందారు. విషయం తెలుసుకున్న మండలంలోని అన్ని పార్టీల నాయకులు నర్సింహరావు పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారథి, రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, జంపాల వెంకన్న, రమేష్, వీరన్న, కృష్ణమూర్తి, లోకేష్, బిక్షమయ్య, వీరన్న, రమేష్, శివ, రాంబాబు, వడ్లమూడి దుర్గాప్రసాద్, నాగేశ్వర్‌రావు, హతిరాంనాయక్, కుమార్, యాకుబ్ పాషా, ఇమ్రాన్‌పటాన్, రాంసింగ్‌నాయక్, రాజశేఖర్, అశోక్, లెనిన్, గంగావత్ లక్ష్మణ్‌నాయక్, శ్రీనివాస్, సత్రు, రమేష్, సత్యం, నీలమ్మ తదితరులు ఉన్నారు. ఈ మేరకు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ రాష్ట్ర కమిటీ తరుపున దిగ్భ్రాంతి వ్యక్తం చేసి సంతాపాన్ని తెలిపారు. నరసింహా రావు మృతి వామపక్ష ఉద్యమానికి, కార్మికలోకానికి తీరనిలోటని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని ప్రకటించారు.

## సంక్షేమ వారాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలి

మహబూబాబాద్ ప్రతినిధి,(ప్రభాతవార్త):

ఏడు రోజుల సంక్షేమ వారాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయా జిల్లాల కలెక్టర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 20 నుండి 26వరకు ఏడు రోజుల పాటు సంక్షేమ వారాన్ని నిర్వహించాలన్నారు. ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలో, మైనార్టీ గురుకులాల్లో, విద్యాలయాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని తెలిపారు. అనంతరం కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఏడు రోజుల పాటు ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా చర్యలు తీసుకోవాలని, జిల్లాలోని అన్ని ఎస్సీ, ఎస్టి, బిసి, మైనార్టీ గురుకులాల్లో మరామత్తు పనులు చేపట్టాలని, విద్యార్థులకు వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించాలని, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొ, ట్రైబల్ వెల్ఫేర్ సంచాలకులు దేశిరాం, ఇతర అధికారులు పాల్గొన్నారు.




## జాతీయ రహదారి డ్రైనేజి పనుల పరిశీలన

మరిపెడ,ఏప్రిల్18,(ప్రభాతవార్త):



మరిపెడ మున్సిపాలిటి పరిధిలోని కార్గిల్ సెంటర్ వద్ద జాతీయ రహదారిపై కొనసాగుతున్న సైడ్ డ్రైనేజి నిర్మాణ పనులను శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీసారపు శ్రీపాల్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో వర్షాలు ప్రారంభమయ్యే నాటికి డ్రైనేజి పనులు పూర్తవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. వర్షాకాలంలో నీరు రోడ్లపై నిల్వ ఉండకుండా సక్రమంగా సరిపోయే విధంగా పనులు చేపట్టాలని, నిర్లక్ష్యం చేయకుండా నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనుల వలన స్థానిక వ్యాపారులు, ప్రయాణికులు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పనులను వేగవంతం చేయాలని, రహదారిపై ట్రాఫిక్ ఆటంకం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట తాత్కాలిక మార్గాలను ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలని తెలిపారు. ఆయన వెంట వార్డు కౌన్సిలర్ జాటోతు సురేష్, పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్, మండల నాయకులు ఉపేందర్,భిక్షపతి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజి పనుల పరిశీలన

బయ్యారం,ఏప్రిల్18,(ప్రభాతవార్త):



బయ్యారం మండలకేంద్రంలోని రామాలయం ఎదురుగా మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజితో గత రెండు రోజులుగా నీరు వృధా అవుతుంది. మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యం మూలంగానే పైప్‌లైన్ లీకేజి అవుతుందని స్థానికులు ఆరోపణల నేపథ్యంలో స్పందించిన బయ్యారం సర్పంచ్ శాంతికిషన్‌నాయక్ పైప్‌లైన్ నుండి నీరు లీకేజి కాకుండా మరామత్తు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. త్వరలోనే లీకేజి పనులను పూర్తి చేయిస్తామని సర్పంచ్ శాంతి తెలిపారు.

## విపక్షాల చర్య దేశద్రోహమే

**భాజపా ధార్మిక సెల్ రాష్ట్ర కన్వీనర్ అన్నావజ్జుల సూర్య ప్రకాష్**

*నర్సింహులపేట,ఏప్రిల్18 ప్రభాతవార్త:*

లోక్ సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లును విపక్షాలు అడ్డుకోవడంపై విపక్షాల చర్య దేశ ద్రోహం కిందికే వస్తుందని భాజపా ధార్మిక సెల్ రాష్ట్ర కన్వీనర్ అన్నావజ్జుల సూర్యప్రకాష్ అన్నారు. శనివారం ఆయన ఆంధ్రప్రభతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇండియా కూటమి దేశ దక్షి ణాది రాష్ట్రాలకు చారిత్రక ద్రోహం చేశాయని ఆయన ధ్వజమెత్తారు. వెలుపల దక్షి ణాది గౌరవం అంటూ నినదించే విపక్షాలు పార్లమెంటులో మాత్రం ఆ ప్రాంత ప్రయోజనాలను కాపాడే బిల్లును చంపేశయని విమర్శించారు. 2026 తర్వాత జరగబోయే నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షి ణాది రాష్ట్రాలు తమ రాజకీయ ప్రాధాన్యతను కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. జనాభాను నియంత్రించి విద్యా, అభివృద్ధిపై పెట్టుబడి పెట్టిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాల గొంతు నొక్కేలా సీట్ల



సర్దుబాటు జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ముప్పు దక్షి ణాదిని కాపాడేందుకు ఎన్డీఏ ప్రభుత్వం ఒక రక్షణ కవచంలా 131వ రాజ్యాంగ సవరణ బిల్లును తెచ్చిందని, కానీ విపక్షాలు దాన్ని అడ్డుకొని రాజకీయ స్వార్థాన్ని ప్రదర్శించాయని మండిపడ్డారు. మహిళలకు న్యాయం చేసే భవిష్యత్ తరాలకు సరైన ప్రాతినిధ్యం కల్పించే ఈ చారిత్రక సంస్కరణను అడ్డుకోవడం ద్వారా కాంగ్రెస్ తన అసలు స్వరూపాన్ని బయట పెట్టుకుందని విమర్శించా రు. నరేంద్ర మోడీ ప్రతి ప్రాంతాన్ని రక్షి ంచేందుకు కృషి చేస్తుంటే విపక్షాలు కేవలం అధికారం కోసమే పాకులాడుతున్నాయని, ఈ ద్రోహాని దేశ ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని ఆయన పేర్కొన్నారు. ఈ బిల్లు ద్వారా లభించే ప్రయోజనాలను ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు వివరిస్తున్నారని తెలిపారు




## తాగునీటి సరఫరా విశయంలో నిర్లక్ష్యం తగదు

*గూడూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త*

వేసవి తాపం పెరుగున్న క్రమంలో మంచినీటి సరఫరా విశయంలో భగీరథ అధికారులు ఏ మాత్రం నిర్లక్ష్యం ప్రదర్శించకుండా తమ పర్యవేక్షణ కొనసాగించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ తెలిపారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మండలంలోని సీతానాగారం గ్రామంలో శనివారం నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీతానాగారం శివారు



కొమ్ములవంచ గ్రామంలో భగీరథ నీరు ట్యాంకుకు ఎక్కడం లేదని ఆరోపించడంతో ఎమ్మెల్యే భగీరథ అధికారులను ప్రశ్నించారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సక్రమంగా మంచినీటి సరఫరా జరిగేలా చూసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా వర్షాకాలానికి ముందే మండలంలోని అన్ని చెరువులు, కుంటలను ఐబి అధికారులు పరిశీలించి డ్యామేజిలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని, ఏ గ్రామం నుండి కూడా చెరువులు, కుంటలకు చెందిన సమస్యలు ఉత్పన్నం కావద్దని ఆదేశించారు. గ్రామాలలో విద్యుత్ పోల్స్ అవసరాలను గుర్తించి ఇప్పుడే ఆ సమస్యను పరిష్కరించుకోవాలని అన్నారు. ఇదిలా ఉండగా సీతానగారం శివారులో రైతులు సాగుచేసుకుంటున్న రైతులకు పట్టాలు లేవని, ఫలితంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ఇక్కడి రైతులు తమ ఉత్పత్తులను అమ్ము కోలేని పరిస్థితి ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేసారు. ఈ విశయంలో రైతులకు మేలు జరిగే విధంగా అవసరమైన చర్యలన్నీ చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామంలో ఉన్న సమస్యలు, అవసరమున్న అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. భూక్యదస్రుతండాలో 11కెవి విద్యుత్ లైన్లన్నీ కిందికి వేలాడి ఉన్నాయని, వాటి వల్ల ప్రమాదం పొంచి ఉందని ఆ తండావాసులు ఆరోపించారు. వెంటనే అక్కడి పరిస్థితిని భౌతికంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఎడిఎను ఆదేశించారు. సీతానా గారం సర్పంచ్ భూక్య మంగీలాల్ అధ్యక్షతన జరిగిన ఈ గ్రామసభలో ఎంపిడిఓ సత్యనారాయణ, ఎఎంసి విసి నరేష్‌రెడ్డి, ఉపసర్పంచ్ నరేందర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే.....**

మండలంలోని కొల్లాపురం గ్రామంలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మురళీనాయక్ శనివారం ప్రారంభించారు. మొక్కజొన్న రైతులు ఈ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చేంతవరకు పోరాటం కొనసాగిస్తాం

**ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి సమ్మయ్య గౌడ్**

*నరసింహుల పేట ఏప్రిల్ 18 ప్రభాతవార్త*

గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన హామీ మేరకు తక్షణమే ఉద్యమకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో సమస్యల పరిష్కార సాధన కోసం పోరాటం కొనసాగిస్తామని



ఉద్యమకారుల ఫోరంరాష్ట్ర కార్యదర్శి సమ్మెట సమ్మయ్య గౌడ్ అన్నారు. శనివారం ఉద్యమకారుల సమస్యల పరిష్కార సాధన కోసం హైదరాబాదులోని తార్నాకలో సీమ శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటుచేసి సమావేశానికి మండల ఫోరం ఆధ్వర్యంలో హైదరాబాదుకు తరలి వెళ్లారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యమకాల నాయకుడు ఎండి కాజా ఆగు తోట సాయికృష్ణ మండల అధ్యక్షుడు బానోతు లాలు కార్యదర్శి చిర్ర ఉపేందర్ గౌడ్ వెంకన్న రమేష్ అంబిరీష నరసయ్య వెంకటయ్య శ్రీశైలం నాగరాజు తదితరులు హైదరాబాద్ సభకు తరలి వెళ్లారు.

## సైదులు కుటుంబానికి అండగా ఉంటాం

*నరసింహుల పేట ఏప్రిల్ 18 ప్రభాతవార్త*



మండలంలోని నర్సింహాపురం బంజర గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో భయ్యా పెద్ద సైదులు మృతి చెందడంతో శనివారం హమాలి సంఘం వారి ఆధ్వర్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ సభ్యులు నాగేశ్వరరావు పాపారావు అశోక్ వీరన్న మహేష్ సందీప్ వీరన్న పుల్లయ్య సాలయ్య రాజు నాగన్న ఉప్పలయ్య పృథ్వీరాజ్ హమారీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ సత్యాగ్రహ దీక్షకు సంఘీభావం తెలిపిన యువజన కాంగ్రెస్ నాయకులు

*నర్సింహుల పేట ఏప్రిల్ 18 ప్రభాత వార్త*

మోడీజీ కో హటావో కిసాన్ కో బచావో నినాదాలతో మహబూబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్ గారి పిలుపుమేరకు కార్వాన్ నియోజకవర్గంలోని బాపు ఘాటు వద్ద గత పది రోజులుగా కొనసాగుతున్న కిసాన్ సత్యాగ్రహ దీక్ష కార్యక్రమానికి మహబూబాద్ జిల్లా యువజన ఉపాధ్యక్షులు జేరుపుల విజయ నాయక్ గారు దంతాలపల్లి మండల అధ్యక్షులు సంపేట సురేష్ గౌడ్ మరిపెడ మండల అధ్యక్షులు నరేష్ నాయక్ నర్సింహులపేట మండలం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఓరుగంటి శ్రీకాంత్ రజక ఆధ్వర్యంలో నుండి యువకులు భారీగా తరలి వెళ్లి సంఘీభావం తెలిపారు.



## బీజేపీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

*కొత్తగూడ ఏప్రిల్ 18 ప్రభాత వార్త :*

మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోపార్లమెంట్ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు యాదగిరి మురళి మాట్లాడుతూ నిన్న జరిగినటువంటి పార్లమెంటు సమావేశంలో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో 33!! మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తూ పార్లమెంట్లో ప్రవేశపెట్టినటువంటి మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించడం మహిళా లోకాన్ని కించపరచడమే అని, మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించే, నారీ శక్తి వందన్ బిల్లును కాంగ్రెస్, ఇండియా కూటమి అడ్డుకొని మహిళలకు తీవ్ర అన్యాయం చేశాయి. ఏప్రిల్ 17 దేశానికి, మహిళా లోకానికి చీకటి రోజు లాంటిది. మహిళా బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీ వెంటనే మహిళా లోకానికి క్షమాపణలు చెప్పాలని, ఇండియా కూటమి తీరును నిరసిస్తూ కొత్తగూడ బిజెపి ఆధ్వర్యంలో లోకసభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శిలు బోనాల ప్రవీణ్ చారి, వజ్జ రవి, జిల్లా కార్యదర్శి తోటకూరి మధు, రాష్ట్ర నాయకులు బోడ నవీన్ నాయక్, కొట్టే శ్రీను, ఈక స్వరూప, సీనియర్ నాయకులు గూగులోతు స్వామి నాయక్, సిరబోయిన యాకన్న, మామిడి యాకన్న, హరిలాల్, రూప్లా నాయక్, తుపాకుల పరశురామ్, పిన్నింటి రవీందర్, పొడిశెట్టి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## కాలువ కబ్జాపై చర్యలు తీసుకోవాలి

*గూడూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త*

పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో రియల్‌ఎస్టేట్ వ్యాపారులు కొందరు రెవెన్యూ కాలువను కబ్బా చేస్తున్నారని, దీనిపై అధికారులు పరిశీలన జరిపి చర్యలు తీసుకోవాలని బిఆర్‌ఎస్‌పార్టీ నాయకులు డిమాండ్ చేసారు. కాలువ ప్రాంతాన్ని శనివారం బిఆర్‌ఎస్‌పార్టీ బృందం పరిశీలించి అనంతరం విలేకరులతో మాట్లాడారు. చంద్రుగూడెం ప్రాంతంలో వర్షపు నీటితో పాటు సమీపంలోనొ కొత్తకుంట పారకం నీరు కోడి చెరువులోకి చేరే విధంగా ఏర్పాటు చేసిన కట్టుకాలువను సుమారు పది ఫీట్ల వెడల్పుతో మూడు వందల మీటర్ల పొడవు వరకు పూడ్పించి చదును చేయించారని ఆరోపించారు. ఇంత జరుగుతున్నా ఐబి, రెవెన్యూ అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు కాలువను ఆక్రమణ నుండి తొలిగించి యదావిధిగా పునరుద్ధరించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో వాంకుడోతు కటార్‌సింగ్, భూక్య సురేష్‌నాయక్, రహీంపాషా, కాయితోజు దేవేంద్రాచారి, నూకల అశోక్, కుమార్ పాల్గొన్నారు.



# తుడుందెబ్బ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**కొత్తగూడ ఏప్రిల్ 18 ప్రభాత వార్త :**

లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలిషెడ్యూల్ ప్రాంత ఉద్యోగాలు 29 శాఖల జీవోలు చట్టం చేసి ఐటీడీల ద్వార ఉద్యోగ భర్తీ ప్రక్రియ చేయాలి, పోడు భూములకు పట్టాలి ఇవ్వాలి, వడ్డీ వ్యాపారాలను నిషేధించాలిస్థలం కొత్తగూడ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మే18, 2026న పాకాల మండల జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో భారీ బహిరంగ సభను తుడుందెబ్బ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్టు రాష్ట్ర కమిటీ జాతీయ కమిటీలు శనివారం పిలుపునిచ్చాయి.అనంతరం జాతీయ అధ్యక్షులు ఈసం సుధాకర్ జాతీయ ప్రధాన కార్యదర్శి సిద్దమైన లక్ష్మీ నారాయణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్తిరాజులు సంక్షేమ పరిషత్ జాతీయ అధ్యక్షులు దాట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో 1976లో అక్రమంగా ఎస్టీ జాబితాలో కలపబడిన లంబాడీల వల్ల ఆదివాసీలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని విద్యా ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగాలలో అన్యాయానికి గురవుతున్నామని ఆవేదనతో 30 ఏళ్లుగా తుడుం దెబ్బ మరియు ఆదివాసి సంఘాలు ఉద్యమిస్తున్న కానీ ప్రభుత్వాలు మారుతున్నయి తప్ప పరిష్కారం మార్గం చూపటం లేదని వాపోయారు.మొన్నటికి మొన్న రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు పంపిన నోటీసులకు రిప్లై లో 1900 సంవత్సరం నుండే లంబాడీలు ఎస్టీ జాబితాలో ఉన్నారని మూర్ఖంగా పంపడాన్ని తుడుందెబ్బ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే లంబాడి వలసపై ఆదివాసీలకు జరుగుతున్న రిజర్వేషన్ల దోపిడీపై హై లెవెల్ కమిటీ వేయాలని అన్నారు. రాష్ట్రంలో రాజకీయ పార్టీల రంగు తేలిపోయిందని కాంగ్రెస్ గాని బిఆర్ఎస్ గాని బిజెపి గాని తదితర ఏ పార్టీలు కూడా ఆదివాసీల మద్దతుకు సిద్ధంగా లేవని అన్నారు. తెలంగాణ సామాజిక సర్వేలో వలస లంబాడీలు ఆక్రమించిన భూములు 8.6 అని జనాభా వాట లో 6.8 అని 3 వ స్థానంలో ఉన్నారని అన్నారు. ఇది చూసి అయినా గాని తెలంగాణ మైదాన ప్రాంతానికి సిగ్గు రావాలని అన్నారు లంబాడి వలసల వల్ల ఆదివాసీలకే కాదు తెలంగాణ ప్రాంతాన్ని కూడా నష్టం అనే విషయం తెలంగాణ మేధావులకు తెలియదని ఘాటుగా విమర్శించారు ఆంధ్ర వలస విధానం పై కొట్లాడిన తెలంగాణ మైదాన ప్రాంతం లంబాడి వలసపై ఎందుకు నోరు మెదపడం లేదని అన్నారు. రానున్న నియోజకవర్గాల పునర్విభజనలో వలస లంబాడీలు అధికంగా ఎస్టీ నియోజకవర్గాలుగా వారు వలస వచ్చిన ప్రాంతాల్ని ప్రకటించాలని డిమాండ్ చేసే విషయం మైదాన ప్రాంత సమాజానికి తెలియదని అన్నారు. దీంతోపాటు రాష్ట్రంలో ఏర్పాటుచేసిన ఐటీడీఏ ల ద్వారా 29 శాఖలలో ప్రత్యేక జీవోల ద్వారా ఏజెన్సీ ఉద్యోగాలలో ఆదివాసి నిరుద్యోగుల చేత భర్తీ చేయాలి గాని నూతన జోనల్ విధానం 2018 పేరిట జీవో 370 తీసుకుని వచ్చి రూల్ ఆఫ్ రిజర్వేషన్ జనరల్ నోటిఫికేషన్ ఇస్తూ ఐదో షెడ్యూల్ కు తూట్లు పొడుస్తున్నారని నేతలు అన్నారు డీఎస్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాలు ఆదివాసులకు దొరకక వలస కూలీలుగా మారారని అన్నారు. షెడ్యూల్ ప్రాంతంలో వడ్డీ వ్యాపారాలు 1960 వడ్డీ వ్యాపారాల చట్టం ప్రకారం నిషేధించాలని డిమాండ్ చేస్తూ భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ సభకు గోదావరి పర్యాయక ప్రాంత ప్రజలతో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ కరీంనగర్ వివిధ రాష్ట్రాల ప్రతినిధులను కూడా పిలిపించి ఆదివాసీల గొంతు వినిపించనున్నట్లు తెలిపారు.



## జనగణన సమర్థవంతంగా చేయాలి

**గూడూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

ప్రభుత్వం చేపడుతున్న జనగణనను ఎన్యుమరేటర్లుగా నియామకమైన ఉపాధ్యాయులు సమర్థవంతంగా చేయాలని తహసిల్దార్ నాగభవాని, ఎంపిడిఓ సత్యనారాయణ కోరారు. మండలంలో జనగణనకు సంబంధించి నియమించిన సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లకు శిక్షణ ఇచ్చేందుకు రెండు



దశలుగా నిర్వహిస్తున్న శిక్షణా శిబిరాన్ని శనివారం వారు సందర్శించి మాట్లాడారు. శిక్షణా శిబిరంలో అందించిన సూచనలు, మార్గదర్శనాల ఆధారంగా జనగణను మండలంలో సక్సెస్ చేయాలని, శిక్షణ సమయంలోనే సర్వేకు సంబంధించిన ప్రశ్నలన్నింటిపై పూర్తి అవగాహన తెచ్చుకోవాలని అన్నారు. మండలంలో జనగణన కొరకు వంద మంది ఎన్యుమరేటర్లు, 14 మంది సూపర్‌వైజర్లను నియమించడం జరిగిందని, అందులో 50 మంది ఎన్యుమరేటర్లు, ఏడుగురు సూపర్‌వైజర్ల చొప్పున రెండు బ్యాచ్‌లు చేసి రెండు దశల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మొదటి దశ శిక్షణ 21 వరకు ఉంటుందని, రెండవ బ్యాచ్ శిక్షణ ఈనెల 23 నుండి 25 వరకు కొనసాగుతుందని తెలిపారు. మండలంలోని 41 గ్రామపంచాయతీల పరిధిలోని 224 బ్లాకులలో ఈ జనగణన జరుగుతుందని తెలిపారు. శిక్షణా శిబిరంలో హెచ్ఎం సత్యనారాయణ, రిసోర్స్ పర్సన్స్ రవిచంద్ర, మల్లేశం పాల్గొన్నారు.

## ఛలో గూడూరు విజయవంతం చేయాలి

**గూడూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**

గూడూరును అసెంబ్లీ నియోజకవర్గంగా గుర్తించాలన్న డిమాండ్‌తో యువజన జెఏసి ఆధ్వర్యంలో ఈనెల 23న తలపెట్టిన ఛలో గూడూరు కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలని జెఏసి నాయకులు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు శనివారం గూడూరులోని అంగడి మైదానంలో జరిగిన సమావేశంలో నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా కొత్తగూడ, గంగారం, కేసముద్రం, గూడూరు మండలాలను కలిపి గూడూరు కేంద్రంగా ఏర్పాటు చేయాలని జెఏసి సలహాదారులు పెదకాసు కుమారస్వామి, దేవేంద్రచారిలు డిమాండ్ చేసారు. ఛలో గూడూరు కార్యక్రమంలో మండలంలోని అన్ని కుల సంఘాలు, యువజన, విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు తరలిరావాలని కోరారు. అనంతరం ర్యాలీగా వెళ్లి బస్టాండ్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**స్టీరింగ్ కమిటీ ఏర్పాటు......**

యువజన జెఏసి స్టీరింగ్ కమిటీని శనివారం ఎన్నుకున్నారు. స్టీరింగ్ కమిటీ సభ్యులుగా రామన్ననాయక్, సురేష్‌నాయక్, రహీంపాషా, పొడిశెట్టి సురేష్, బాషిపాక నవీన్, హరీష్, విజయ్‌కుమార్, అశోక్, యాకయ్య, రాజారాం, భిక్షపతి, కుమార్, రమేష్, ఐలయ్య, శ్రీనివాస్, రాము, రఘు, అనిల్, ముఖ్య సలహాదారులుగా కటార్‌సింగ్, దేవేంద్రచారి, ముఖర్జీ, కిషన్, సదానందం, సదయ్యలను ఎన్నుకున్నట్లు జెఏసి ప్రకటించింది.



## యువజనోత్సవాల్లో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ప్రతిభ

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయం నిర్వహించిన యూనివర్సిటీ స్థాయి యువజనోత్సవాల్లో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. వివిధ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు మొదటి, ద్వితీయ బహుమతులను కైవసం చేసుకొని కళాశాలకు గౌరవం తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. జ్యోతి విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ వారికృషిని అభినందించారు. క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే ఇంకా ఉన్నత స్థాయిలో విజయాలు సాధించగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్ డా. ఎస్. శ్రీదేవి, ఎ. శ్రీలత, డా. ఎన్. చందర్, డా. ఎ. రమేష్ విద్యార్థులను అభినందించారు.






## మొక్కజొన్న రైతులకు గన్నిలను పంపిణీ చేయాలి

**కొత్తగూడ, ఏప్రిల్ 18, ప్రభాత వార్త**

మండలంలోని గాంధీనగర్ లోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏఐకేఎంఎస్, సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ ప్రతినిధి బృందం సందర్శించారు. రాష్ట్ర నాయకులు బుర్క వెంకటయ్య మాట్లాడుతూ




ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, రైతులకు ఎలాంటి నిరక్ష్యం చేయకుండా వెంటనే గోనెసంచులను అందించాలి డిమాండ్ చేసారు. రోజు రోజుకు వాతావరణం లో మార్పులు సంభవిస్తూ ఎప్పుడు వర్షాలు కురుస్తాయో ఈదురు గాలులు వస్తాయో అర్థం కాని పరిస్థితులు రైతులు బిక్కు బిక్కు మంటూ కాలం గడుపుతున్నారని, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు గోనె సంచులను అందించడంలో తీవ్ర నిరక్ష్యం చేస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తుంది. తూర్పాల పట్టే మిషన్స్ ఎక్కువ ఉంచాలని, కొనుగోలు కేంద్రాల వద్ద కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.కింటాకు 3000 మద్దతు ధర చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు బూర్క బుచ్చి రాములు, గజ్జి సోమయ్య, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పుల్లన్న, శ్రీశైలం, లతో పాటు ఈసం సారయ్య, జామ్ల, ఈసం జగ్గారావు, సువర్ణపాక నరసయ్య (బాబీ) తాళ్ల పెల్లి ప్రభాకర్ పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**కేసముద్రం ఏప్రిల్ 18 ప్రభాతవార్త**

మండలంలోని తాళ్ల పూసంపల్లి గ్రపిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు సరైన ధరలు అందించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మధ్యవర్తుల బాధలు లేకుండా రైతులకు నేరుగా లాభం చేకూరే విధంగా ఈ కేంద్రం పని చేస్తుందని తెలిపారు. మొక్కజొన్న క్వింటాలుకు మద్దతు ధర రూ. 2,400 ప్రభుత్వం ప్రకటించిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, జిల్లా నాయకులు, మండల నాయకులు, సర్పంచ్లు, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం పర్యటనకు సర్వం సిద్ధం

**అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ**

**భద్రత, సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి...**

**హెలిప్యాడ్, సభా ప్రాంగణాన్ని పరిశీలించిన కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్**

కాటారం, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

జిల్లాలో ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లను శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ



సంకీర్త్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సభా స్థలం, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రాంతాలు మరియు సభా వేదికను వారు సమగ్రంగా తనిఖీ చేశారు.సభ ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న బారికేడ్లు, స్టేజ్ స్థితిగతులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పార్కింగ్ సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్, అవసరమైతే అదనపు స్థలాన్ని చదును చేసి వాహనాల నిలుపుదల సౌకర్యాన్ని విస్తరించాలని సూచించారు. హెలిప్యాడ్‌ను పరిశీలించిన సందర్భంగా, దుమ్ము ఎగరకుండా నీరు చల్లడంతో పాటు స్థలాన్ని సమంగా చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి ్ర, ఆర్ అండ్ బి ఈ.ఈ రమేష్, డీఎస్పీ సూర్యనారాయణ, సీఐలు, ఎస్సైలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# కేయూకు అత్యున్నత స్థాయికి ఎదగ గల సామర్థ్యం కలిగి ఉంది

**-కేయూ వీసీ ఆచార్య ప్రతాప్‌రెడ్డి**

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయం అత్యున్నత స్థాయికి ఎదగ గల సామర్థ్యాన్ని కలిగి ఉందని వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్ రెడ్డి తెలిపారు. శనివారం విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ సంచాలకులు ఆచార్య ఎస్.నరసింహాచారి ఆధ్వర్యంలో న్యాక్, ఎన్ఐఆర్ఎఫ్, ఎన్‌బీఏ అంశాలపై నిర్వహించిన నిష్ణాతుల ఉపన్యాస" కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా రెగ్యులర్,



ఒప్పంద, పార్ట్ టైం అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ విశ్వవిద్యాలయానికి సమృద్ధమైన మౌలిక వసతులు, నిపుణులైన అధ్యాపకులు ఉన్నారని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం మాట్లాడుతూ విశ్వవిద్యాలయ ర్యాంకింగ్ సాధనలో ఇంటర్ డిస్సిప్లినరి అప్రోచ్ అవసరమని, ఎన్.ఈ.పి., తెలంగాణా ఎడ్యుకేషనల్ పాలసీల అనుగుణంగా అనుసంధానం జరగాలని, ఆ కోణంలో సంస్కరణలు రావాలన్నారు. విస్తృత ఉపన్యాసం పవర్ పాయింట్ ద్వార చేస్తూ "ర్యాంకింగ్ సాధనలో భాగం అయిన సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందని, బోధన, అభ్యాసం నాణ్యతను పెంపొందించేందుకు ఆధునిక పద్ధతులను అమలు చేయాలని, పరిశోధన, ప్రచురణలు సంఖ్యతో పాటు నాణ్యతను కూడా మెరుగుపరచడంపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకుల సందేహాలకు నివృత్తి చేశారు.

# గన్నీ బ్యాగుల గందరగోళం

**గోల్‌మాల్ అంటూ ఆరోపణ**

**మొక్కజొన్న రైతుల ఆవేదన**

గూడూరు, ఏప్రిల్ 18, ప్రభాతవార్త

కొనుగోలు కేంద్రానికి మొక్కజొన్నలు తరలించిన రైతులకు గన్నీ బ్యాగుల పంపిణీలో గందరగోళం నెలకొంది. మొక్కజొన్నలు కాంటాల కొరకు రోజుల తరబడిగా పడిగాపులు పడుతున్న రైతులు తీరా కాంటాలు వేసే ముందు గన్నీ బ్యాగులు తీసుకునేందుకు నానా అవస్థలు పడాల్సి వస్తున్నది. ఒకప్పుడు యూరియా బస్తాల కొరకు ఎగబడ్డ విధంగా రైతులు ఇప్పుడు గన్నీ బ్యాగుల కొరకు తోపులాటలకు పాల్పడాల్సిన పరిస్థితి నెలకొని ఉంది. ఇదే అదనుగా కొనుగోలు కేంద్రానికి చెందిన కొంతమంది తమ చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు రైతులు బాహాటంగా ఆరోపిస్తున్నారు. ఫలితంగా కొనుగోలు కేంద్రం వద్ద మక్కలు ఆరబోసి కాంటాల కొరకు ఎదురు చూస్తున్న రైతులకు కాకుండా పైరవీలు చేయించుకునేవారికి, అంతోఇంతో సమర్పించుకునేవారికే గన్నీ బ్యాగులు ఇస్తుండడం వల్ల ఈ వ్యవహారం వివాదాస్పదవముతున్న పరిస్థితి తయారైంది. గూడూరులో పది రోజుల క్రితం మార్క్‌ఫెడ్‌కు చెందిన మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని పిఎసిఎస్ ఆధ్వర్యంలో ప్రారంభించగా పెద్ద సంఖ్యలో రైతులు మొక్కజొన్నలను కొనుగోలు కేంద్రానికి తరలిస్తున్నారు. అక్కడ స్థలం సరిపోకపోవడంతో సమీపంలో ఉన్న



ఖాళీస్థలాల్లో కూడా మొక్కలు గుమ్మరించి ఆరపెడుతున్నారు. నిర్థిష్ట తేమ శాతం రాగానే కాంటాలకు సిద్దమవుతున్న రైతులకు గన్నీ బ్యాగులను అందజేస్తున్నారు. ఇప్పటి వరకు 35 వేల గన్నీ బ్యాగులను గూడూరులోని కొనుగోలు కేంద్రం ద్వారా రైతులకు అందజేసినట్లు తెలుస్తుండగా గన్నీ బ్యాగుల పంపిణిలో గోల్‌మాల్ జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. స్థానిక పిఎసిఎస్ కార్యాలయానికి శుక్రవారం రాత్రి 10 వేల గన్నీ బ్యాగులు రాగా శనివారం ఉదయం వాటిని రైతులకు అందజేసారు. అయితే మూడు రోజుల క్రితమే తేమశాతం నిర్ధారణ చేసుకొని గన్నీ బ్యాగుల కోసం టోకన్లు తీసుకున్న రైతులు పిఎసిఎస్‌కు చేరుకొని బ్యాగుల కొరకు ఎగబడ్డారు. రైతుల రద్దీ ధృష్ట్యా పిఎసిఎస్ సిబ్బంది మెయిన్‌గేటు వేసి టోకెన్లు చెక్ చేస్తూ పరిమిత సంఖ్యలో రైతులకు లోనికి పంపిస్తుండగానే ఓపిక లేని రైతులు ఒక్కసారిగా గేట్లు తోసుకొని లోనికి ప్రవేశించి బ్యాగుల కోసం ఎగబడడంతో కొంత తోపులాట జరిగినట్లు తెలిసింది. ఈ సమయంలో ఎవరు ఎన్ని బ్యాగులు తీసుకువెళుతున్నారో తెలియని గందరగోళ పరిస్థితి ఏర్పడినట్లు తెలిసింది. ఇది ఒక తీరైతే కొనుగోలు కేంద్రం వద్ద మొక్కజొన్నలు ఆరబెట్టుకొని ఉన్న రైతులకు కాకుండా బయటి ప్రాంతాల్లో మొక్కజొన్నలు ఆరబోసుకున్న రైతులకు కూడా సిబ్బంది టోకెన్లు ఇవ్వడం వల్లనే తోపులాట జరిగిందని కొందరు రైతులు చెపుతున్నారు. శుక్రవారం సాయంత్రం వరకు కొనుగోలు కేంద్రం వద్ద ఇంచార్జిగా ఉన్న వ్యక్తికి తెలియకుండానే గన్నీ బ్యాగుల పంపిణి ప్రక్రియ జరగడంతో సిబ్బంది మధ్య కూడా కొంత వాగ్వివాదం చోటు చేసుకున్నట్లు తెలిసింది. వారం రోజుల నుండి మొక్కజొన్నలు గూడూరుకు తరలించి కాంటాల కోసం ఎదురు చూస్తున్న తమకు గన్నీ బ్యాగులు అందని పరిస్థితి ఉందని, బ్యాగలు పంపిణీలో గోల్‌మాల్‌కు పాల్పడుతున్నారని బొద్దుగొండ, గోవిందాపురం, మట్టెవాడ తదితర గ్రామాలకు చెందిన రైతులు ఆరోపించారు. గన్నీ బ్యాగుల పంపిణిలో పైరవీలు నడిపిస్తున్నారని, ఒక్కొక్కరు అవసరానికి మించి కూడా గన్నీ బ్యాగులు తీసుకొని బయటి వారికి ఇస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారం పై అధికారులు ధృష్టి సారించి గన్నీ బ్యాగుల పంపిణిలో అవకతవకలు జరగకుండా సక్రమంగా పంపిణి జరిగేవిధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. దీనిపై పిఎసిఎస్ సిఇఓ రాజేష్‌ను ప్రశ్నించగా గన్నీ బ్యాగుల పంపిణిలో ఎలాంటి అవకతవకలు జరగలేదని తెలిపారు.

# సమాజంలో శాంతిభద్రతలే లక్ష్యంగా పనిచేయాలి

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫీ**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:




సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసులు, ప్రాసిక్యూటర్లు, న్యాయమూర్తులు పనిచేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫి పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కోర్టు ప్రాంగాణంలో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేరారోపణ రేటుతో పోలిస్తే నేర నిర్ధారణ రేటు తక్కువవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పు చేసిన వారు ఎట్టి పరిస్థితుల్లో తప్పించుకోకుండా కట్టుదిట్టమైన నేరారోపణ పత్రాలను కోర్టులో దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించారు. జాతీయ లోక్ అదాలత్ జూన్ 20న ఉన్నందున ఎక్కువగా కేసులు పరిష్కారమయ్యేలా పోలీస్ యంత్రాంగం కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో జూనియర్ సివిల్ న్యాయమూర్తులు స్వాతిమురారి, ధీరజ్‌కుమార్, కృష్ణతేజ్, అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్, డిఎస్పిలు తిరుపతిరావు, కృష్ణకిషోర్, కోర్టు ముఖ్య పరిపాలన అధికారి క్రాంతికుమార్, పిపి వెంకటయ్య, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# బాధితురాలి పిర్యాదుతో విచారణ చేపట్టిన యంత్రాంగం

చిన్నగూడూరు,ఏప్రిల్18,ప్రభాతవార్త:



బాధితుల పిర్యాదుపై కలెక్టర్ అర్జీలను స్వీకరించిన వెంటనే సంబందిత శాఖ అధికారులకు సమస్యను పరిష్కరించాలని ఆదేశింస్తారు అలాంటి ఘటనే మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితె చిన్నగూడూరు మండలకేంద్రంలో గతంలో నిర్మించబడ్డ డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపకం కోర్టు పరిధిలో ఉండగా కోర్టు ఒక కమిటీ వేసి నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని చెప్పగా కమిటీ కంచనపల్లి లింగమ్మ లబ్ధిదారున్ని రిజెక్ట్ చేయగా ఆమె జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్‌కు పిర్యాదు చేశారు. ఆ పిర్యాదు మేరకు కలెక్టర్ హౌసింగ్ పిడి ఇంచార్జ్‌ని శనివారం పరిశీలనకు పంపగా బాధితురాలు రేకుల ఇల్లు ఉంటే కమిటీ స్లాబ్ ఉందని చెప్పి మాకు అన్యాయం చేశారని తెలిపారు. మాకు న్యాయం చేయాలని ఆమె కోరారు. పరిశీలనకు వచ్చిన హౌసింగ్ ఇంచార్జ్ పిడి పురుషోత్తం మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాలతో పరిశీలనలకు వచ్చినట్లు నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామని తెలిపారు. వారి వెంట తహశీల్దారు సంపత్ కుమార్, ఇంచార్జ్ ఎంపిడిఓ రజిని తదితరులు ఉన్నారు.

# ప్రస్తుత పోకడలకు తగ్గట్టుగా నైపుణ్యాలు అబివృద్ధి చేసుకోవాలి

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :

"ప్రస్తుత పోకడలకు తగ్గట్టుగా నైపుణ్యాలు అభివృద్ధి చేసుకోవాలని హైదరాబాద్ ఇన్ఫోసిస్ ప్రాజెక్ట్ మనేజేర్, కాకతీయ విశ్వవిద్యాలయ కంప్యూటర్ సైన్సు విభాగ పూర్వ విద్యార్థి రిషిందా, అన్నారు. శనివారం విశ్వవిద్యాలయ కంప్యూటర్ సైన్సు విభాగ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు "కెరీర్ గైడెన్స్, కౌన్సెలింగ్‌పై" ప్రసంగించారు. విద్యార్థులకు భవిష్యత్ ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించారు. ఐటిరంగంలో విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని వివరించారు. వివిధ ఉద్యోగాలకు విభిన్నమైన నైపుణ్యాలు అవసరమని చెప్పారు. టెక్నికల్ స్కిల్స్‌తోపాటు కమ్యూనికేషన్, ప్రాబ్లమ్ సాల్వింగ్ వంటి స్కిల్స్ ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు తమ ఆసక్తులకు అనుగుణంగా కెరీర్ ఎంపిక చేసుకోవాలని ప్రోత్సహించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలు సందేహాలు నివృత్తి చేసినట్టు విభాగ అధిపతి డాక్టర్ బి.రమ తెలిపారు.

## బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య పై చర్యలు తీసుకోవాలి..

### పట్టణ మహిళ అధ్యక్షురాలు గంట కళావతి

పరకాల ఏప్రిల్ 18 (ప్రభాత వార్త )



పార్లమెంట్ సమావేశంలో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య లోక్ సభలో చేసిన తెలంగాణపై వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ పట్టణ మహిళ అధ్యక్షురాలు గంట కళావతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ విభజనను భారత్ పాకిస్తాన్ తో విభజనతో పోల్చడం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్య అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఎవరి భిక్ష వల్ల ఏర్పడినది కాదని, వేలాది మంది యువకుల త్యాగాలు, సుదీర్ఘ ప్రజాస్వామ్య పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తు చేశారు. ఒక ప్రజాస్వామ్య పోరాటాన్ని దేశ విభజన వంటి విషాదకర సంఘటనతో పోల్చడం అనేది అహంకారానికి నిదర్శనమని విమర్శించారు. పార్లమెంట్ వేదికగా తెలంగాణను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని, తేజస్వి సూర్య వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని తెలంగాణ సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని కళావతి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని విమర్శిస్తే రాబోవు రోజుల్లో బీజేపీ నాయకులకు తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు

## కమలాపూర్ కేజీబీవీలో హెచ్.పి.వి వ్యాక్సినేషన్ క్యాంప్:

. కమలాపూర్: ప్రభాత వార్త.



మహిళల్లో వచ్చే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హెచ్.పి.వి వ్యాక్సినేషన్ ప్రక్రియలో భాగంగా, శనివారం కమలాపూర్ మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రత్యేక వ్యాక్సినేషన్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హన్మకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అప్పయ్య ముఖ్య అతిథిగా హాజరై, వ్యాక్సినేషన్ ప్రక్రియను పరిశీలించారు.. ఈ కార్యక్రమంలో కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది విద్యార్థినులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అర్చన, స్టాఫ్ నర్స్ ప్రమీల, రజిత, టీబీ నోడల్ అధికారి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. పాఠశాల సిబ్బంది వైద్య బృందం సమన్వయంతో క్యాంప్ విజయవంతం చేశారు. విద్యార్థినులు తమ ఆరోగ్యం పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని, ఈ టీకా వారి భవిష్యత్తుకు చాలా ముఖ్యమని డాక్టర్ అప్పయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థినుల్లో ఆరోగ్యం పట్ల అవగాహన పెంచి, వారి భవిష్యత్తుకు మంచి పునాది వేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు

## తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమితి మండల అధ్యక్షుడిగా బొట్ల శ్రీనివాస్.

నడికుడ, ఏప్రిల్ 18(ప్రభత వార్త):





మండలంలోని ముస్త్యాలపల్లి గ్రామానికి చెందిన బొట్ల శ్రీనివాస్ ను తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమితి నడికూడ మండల అధ్యక్షుడిగా, అలాగే కౌకొండ గ్రామానికి చెందిన మోర్తాల శంకర్రావు ను మండల ప్రధాన కార్యదర్శిగా నియమిస్తా నియామక పత్రాన్ని అందజేసిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమితి జిల్లా అధ్యక్షులు లింగాల తిరుపతి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరు ఇరువురు తెలంగాణ ఉద్యమ సమయంలో చురుకుగా పాల్గొన్నందున వారిని గుర్తించి మండల అధ్యక్ష కార్యదర్శులుగా నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బొట్ల శ్రీనివాస్, మోర్తాల శంకర్రావు మాట్లాడుతూ మమ్మల్ని గుర్తించి మాకు ఈ బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర నాయకులకు అలాగే జిల్లా అధ్యక్షులు లింగాల తిరుపతి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నవక్రాంతి ఉత్పత్తిదారుల సంస్థ బి.సి.ఐ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మహిళా జీవనోపాధి కార్యక్రమం.

.కమలాపూర్: ప్రభాత వార్త

.నవక్రాంతి ఉత్పత్తిదారుల సంస్థ బి.సి.ఐ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మహిళా జీవనోపాధి కార్యక్రమంలో భాగంగా మహిళా ఎస్జిహెచ్ గ్రూప్ సభ్యులతో కె సమ్మిరెడ్డి ఇంటివద్ద బయో ఇన్‌పుట్ సెంటర్ ఏర్పాటు చేయడం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీఐ జెండర్ మేనేజర్ సౌజన్య మాట్లాడుతూ, ఈ బయో ఇన్‌పుట్ సెంటర్ ద్వారా మహిళ జీవనోపాధులు ఆర్థికంగా స్థిరమైన జీవనోపాధి కల్పించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు. నేల ఆరోగ్యం మెరుగుపరచడం, రసాయనాల వినియోగాన్ని తగ్గించడం, సహజ వ్యవసాయం పద్ధతులపై శిక్షణ అందించడం, పంట దిగుబడిని పెంపొందించు కోవచ్చు అని తెలియజేశారు. క్షేత్ర సహాయకులు కంచం అనిల్ మాట్లాడుతూ, మన భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి రైతు వారి ఇంటి అవసరాలకు కొరకు సహజ సిద్ధ వ్యవసాయం చేయాలని, తద్వారా మన కుటుంబాన్ని, గ్రామాన్ని, దేశాన్ని అర్ధవంతమైన దేశంగా మార్చగలుగుతామని వివరించారు. సహజ సిద్ధ వ్యవసాయంలో కార్యక్రమంలో భాగంగా వేప గింజల కషాయము, నీమాస్త్రము, వేస్ట్ డీకంపోజర్, దశపర్ణి కాషాయం, జీవామృతం, ఘన జీవామృతం మొదలగు కషాయాల తయారీ విధానం గురించి వివరించారురైతు సోదరులు ప్రతి ఒక్కరు సేంద్రియ వ్యవసాయం చేయడం ద్వారా భూమి సారాన్ని కాపాడుతారని, భవిష్యత్తులో ఈ భూమిని సారవంతంగా మన తర్వాతి తరాలకు అందించగలుగుతామని పేర్కొన్నారు. ఈ కాషాయాలు అమ్మకం చేయడం ద్వారా మహిళలు జీవనోపాదు పెంపొందుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములపల్లి గ్రామ మహిళ సభ్యులు, రైతులు, స్థానిక ప్రముఖులు, బీసీఐ ప్రాజెక్ట్ ప్రతినిది జెండర్ మేనేజర్ సౌజన్య, బిసిఐ క్షేత్ర సహాయకులు కంచంఅనిల్, ఎస్ జి హెచ్ మహిళా సభ్యులు, రైతులు పాల్గొన్నారు

## పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ని ఆర్ పి లతో ఎమ్మెల్యే ఆత్మీయ సమావేశం

### మహిళా సాధికారత దిశగా ప్రజా ప్రభుత్వం అడుగులుస్థానికంగా మీ ప్రతి అడుగులో అండగా ఉంటారాజకీయాలకు అతీతంగా ఆర్ పి ల సేవలు ఉండాలిఎమ్మెల్యే నాయిని



ఏప్రిల్ 18, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో రిసోర్స్ పర్సన్స్ ( ఆర్ పి లు) పాత్ర అత్యంత కీలకమని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండలో నిర్వహించిన ఆర్ పి ల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారతను ప్రధాన లక్ష ్యంగా పెట్టుకుని ముందుకు సాగుతోందన్నారు. మహిళలను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టేందుకు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, కోటి మంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. ఎన్నికల అనంతరం ఆర్ పి లతో సమావేశం నిర్వహించాలని భావించినప్పటికీ సమయాభావం కారణంగా ఆలస్యం జరిగిందని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో సమైక్య పొదుపు సంఘాల నిర్వహణ, లావాదేవీలలో ఆర్ పి లు కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో వారు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. నియోజకవర్గంలో మహిళా సంఘాల సమావేశాలు, కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తానని, అవసరమైతే జిల్లా అధికారులతో సమన్వయం చేసి సహాయం చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆర్ పి లకు ఏవైనా సమస్యలు, అవసరాలు ఉంటే తనను సంప్రదించవచ్చని, క్యాంపు కార్యాలయంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. అర్హత కలిగిన ఆర్పి ల కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రాధాన్యత కల్పిస్తామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. అలాగే ఆర్ పి ల సేవలు రాజకీయాలకు అతీతంగా ఉండాలని, ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష ్యంగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు

## అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాల నివారణ

పరకాల ఏప్రిల్ 18( ప్రభాత వార్త )



అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు అప్రమత్తతతో వ్యవహరిస్తే ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడవచ్చని పరకాల స్టేషన్ ఫైర్ ఆఫీసర్ భద్రయ్య అన్నారు. శనివారం అగ్నిమాపక దళ వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని పెట్రోల్ బంకులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విధి నిర్వహణలో అసువులు బాసిన సిబ్బందికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1944 ఏప్రిల్ 14న ముంబై విక్టోరియా డాక్ యార్డ్ లో ఒక నౌకకు అగ్ని ప్రమాదం సంబంధించి, విధి నిర్వహణలో అసువులు బాసిన 66 మంది అగ్నిమాపక సిబ్బంది స్మారకార్థం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20 వరకు దేశవ్యాప్తంగా అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కర్తవ్య నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక సిబ్బందికి జోహార్లు అర్పించడం, వారి ఆత్మశాంతికి ప్రార్థించడం, అగ్ని ప్రమాదాలు జరుగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి ప్రచారం చేస్తూ, ప్రజలను చైతన్యవంతులను చేయటం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు వెంటనే సమీప ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించాలని కోరారు. అనంతరం ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి, కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కృష్ణ కుమార్, గణేష్, దిలీప్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

## రైతులు ఐ కె పి సెంటర్ ని సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలి



రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 18

రాయపర్తి: రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వం కొనుగోలు కేంద్రంలోని రైతులకు సరైన మద్దతు ధర లభిస్తుందని అడిషనల్ కలెక్టర్ సంధ్య రాణి అన్నారు. శనివారం రాయపర్తి మండలంలోని తిరుమలాయపల్లి, కొండూరు, కాట్రపల్లి, బురాన్ పల్లి, కొలన్ పల్లి, బాలు నాయక్ తండా, మైలారం రాయపర్తి, జేత్రం తండా, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ ఇల్లంద వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, స్థానిక సర్పంచులు మహిళా సంఘాలు ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ముందు బాగా ఆరబెట్టి తేమశాతం 17 లోపు ఉండేలా చూసుకోవాలన్నారు నాణ్యత ప్రమాణాలు పాటించితే ప్రభుత్వం మద్దతు ధర లభిస్తుందని అన్నారు . రైతులు హార్వెస్టర్ కటింగ్లో దాని యొక్క ఆర్పిమ 19 నుంచి 20 ఉండేటట్లు చూస్తే తాలు చెత్త రాకుండా ఉంటుంది. రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించ మన్నారు. ధాన్యం శుభ్రం చేసే తూర్పాల మిషన్లకు గంటలకు కేవలం రూ. 500 మాత్రమే చెల్లించేలా ప్రత్యేక ఏర్పాటు చేశామని రైతులు సద్వినిగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ రేణుక, డీఎస్ఓ కిష్టయ్య, డిఆర్డిఏ అడిషనల్ పిడి, తహసిల్దార్ ముల్కనూరి శ్రీనివాస్, ఎంపీడీవో గుగులోత్ కిషన్ నాయక్, వ్యవసాయ అధికారి వీరభద్రం ఏపీఎం రవీందర్, సర్పంచులు రాయిని యాకన్న, బరిగల బాబు, ఎల్లమ్మ, ఉపేంద్ర, సహింద్ర బిక్షపతి, భూక్య శ్రీదేవి సమ్మయ్య, చిర్ర వేణు, పెళ్లి మహేందర్, హమ్యా నాయక్, ముద్ర బోయిన వెంకటేశ్వర్లు, చెవ్వ కాశీనాథం, వనజ రాణి, తదితరులు పాల్గొన్నారు.